ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -325 పేజీలు - 8 వెల - 03/- గురువారం 12 మార్చి 2026

# క్షేత్రస్థాయికెళ్ళండి

## కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

**సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి**
**క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే సమస్యల ఆకళింపు**
**2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు**
**ఉగాదికి 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహప్రవేశాలు**
**రానున్న కాలంలో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గించేలా చర్యలు**
**సౌర వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలి**





**అమరావతి,మార్చి11( రిపబ్లిక్ న్యూస్)**
సంక్షేమం, అభివృద్ధిపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. కలెక్టర్లకు వివిధ అంశాలపై లక్ష్యాలను సీఎం నిర్దేశించారు. అధికారులు-ప్రజాప్రతినిధుల కార్యక్రమాలపై సీఎం కార్యాచరణ ప్రకటించారు. గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చాం. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చాం. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలి. ఎక్కడా చిన్న పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహప్రవేశాలు చేయిస్తాం. గత పాలనలో ట్రూ అప్ పేరిట విద్యుత్ ఛార్జీల భారం వేస్తే.. మేం ట్రూడౌన్ చేశాం. రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు **మిగతా 2లో...**

# భాధ్యతలేదా?

**ప్రవాస భారతీయుల పరిస్థితి దిగజారేలా కాంగ్రెస్**
**బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తోంది: నరేంద్రమోదీ ఆగ్రహం**
**గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మన ఆందోళన సహజమేనన్న ప్రధానమంత్రి**
**లక్షలాది మంది భారతీయులు అక్కడ పని చేస్తున్నారన్న మోదీ**
**గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయులను ఒంటరిగా వదలం అన్న నరేంద్ర మోదీ**



**తిరువనంతపురంమార్చి11( రిపబ్లిక్ న్యూస్)** ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. **2లో...**

# వీగిపోయిన అవిశ్వాసం

**లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం తిరస్కరణ**
**మూజువాణి ఓటుతో వీగిపోయిన ప్రతిపక్షాల తీర్మానం**
**చర్చలో రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్ర విమర్శలు**
**చైర్‌లో కూర్చోకుండా కొత్త సంప్రదాయానికి తెరతీసిన ఓం బిర్లా**
**స్పీకర్‌ను ఇరుకున పెట్టాలనుకున్న విపక్షాల వ్యూహం విఫలం**

**న్యూఢిల్లీ, మార్చి11( రిపబ్లిక్ న్యూస్)**
లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. సుమారు 13 గంటల పాటు జరిగిన సుదీర్ఘ చర్చ అనంతరం, తీవ్ర గందరగోళం మధ్య తాత్కాలిక స్పీకర్ జగదాంబికా పాల్ నిర్వహించిన మూజువాణి ఓటుతో ఈ తీర్మానాన్ని తిరస్కరించారు. అవిశ్వాసంపై హోంమంత్రి **మిగతా 2లో...**



# అత్యవసర చమురు నిల్వల విడుదల..

## స్వాగతించిన భారత్

**మార్కెట్ పరిస్థితులను గమనిస్తున్నామన్న అధికారి**
**ఐఈఏ ఏర్పడిన తర్వాత చమురు నిల్వలు విడుదల చేయడం ఆరవసారి**



**న్యూఢిల్లీ, మార్చి11( రిపబ్లిక్ న్యూస్)**
ఇరాన్, అమెరికా యుద్ధం కారణంగా చమురు సరఫరాలో అంతరాయం నెలకొన్న నేపథ్యంలో అత్యవసర చమురు నిల్వలను విడుదల చేయాలన్న ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ(ఐఈఏ) నిర్ణయాన్ని భారతదేశం స్వాగతించింది. ప్రపంచ ఇంధన మార్కెట్ పరిస్థితులను, మధ్యప్రాచ్యంలో మారుతున్న ఉద్రిక్త పరిస్థితులను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తున్నట్లు ఒక ప్రభుత్వ అధికారి వెల్లడించారు.ఐఈఏ ప్రయత్నాలకు **మిగతా 2లో...**

# ప్రజల ఆకాంక్షే 'మనమిత్ర'

**యువగళం పాదయాత్రలో వాట్సాప్ గవర్నెన్స్ ఆలోచన..**
**పౌరులకు సులభంగా సేవలు అందించడమే ధ్యేయం**
**వాట్సాప్ సేవలు తేవడం కోసం విస్తృతంగా చర్చించాం**
**మనమిత్రతో ప్రజలకు వేగంగా సేవలు**
**వాట్సాప్ సిటిజన్ ఫోరమ్‌లో మంత్రి లోకేశ్**



**న్యూఢిల్లీ, మార్చి11( రిపబ్లిక్ న్యూస్)**
యువగళం పాదయాత్ర సమయంలో రాష్ట్ర ప్రజలు వ్యక్తం చేసిన ఆకాంక్షే 'మనమిత్ర' వాట్సాప్ సేవలకు ప్రేరణ అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ చెప్పారు. ప్రజల విశ్వాసానికి కేంద్రంగా మనమిత్ర సేవలు ఉండాలన్న తమ రాజకీయ సంకల్పం.. అధికార యంత్రాంగం ఆలోచన విధానాన్ని మార్చివేసిందని అన్నారు. బుధవారం ప్రఖ్యాత సంస్థ మెటా ఆధ్వర్యంలో జరిగిన వాట్సాప్ సిటిజన్ ఎంగేజ్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ ఫోరమ్‌లో మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మెటా వైస్‌ప్రెసిడెంట్, **మిగతా 2లో...**

## వివేకా హత్య కేసులో

# దర్యాప్తు ముగిసింది!

**అవినాశ్ బెయిల్ రద్దు పిటిషన్లు తిరస్కరించిన సుప్రీం**

**న్యూఢిల్లీ, మార్చి11( రిపబ్లిక్ న్యూస్)**
: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు ముగిసిందని కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ప్రకటించింది. ఇప్పటికే మూడో సప్లిమెంటరీ చార్జిషీటు కూడా దాఖలు చేశామని.. ఇక తదుపరి దర్యాప్తు ఏమీ అవసరం లేదని సుప్రీంకోర్టుకు తెలియజేసింది. మిగిలింది దిగువ కోర్టు విచారణ మాత్రమేనని పేర్కొంది.**మిగతా 2లో...**



# అందోళనొద్దు

**వంట గ్యాస్‌పై ప్రజల్లో**
**ఆందోళన అవసరం లేదన్న కేంద్రం**
**ఎల్పీజీ ఉత్పత్తిని 25 శాతం పెంచాలని చమురు కంపెనీలను ఆదేశం**
**ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా చమురు దిగుమతి అవుతోందన్న కేంద్రం**



2లో.

# తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

**లోక్ భవన్‌లో తెలుగులో ప్రమాణం**
**సీఎం రేవంత్ తదితరులు హాజరు**



2లో.

## పెట్టుబడుల పేరుతో

# మభ్యపెడుతున్నారు

**ఆంధ్రాను అప్పులకుప్ప చేసారు**
**ఆదాయం తగ్గింది...అప్పులు పెరిగాయి**
**అప్పులు రూ.81,071 కోట్లని తేల్చిచెప్పిన కాగ్**
**బాబు పాలనపై జగన్ విమర్శలు**

**అమరావతి, మార్చి11( రిపబ్లిక్ న్యూస్)**
చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి రాబడులు తగ్గాయని వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్.జగన్ అన్నారు. బుధవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ఆదాయం తగ్గింది.. అప్పులు పెరిగాయన్నారు.**మిగతా 2లో...**



# భాధ్యతలేదా?



**మొదటిపేజీ తరువాయి**

గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని ఇండియాకు తీసుకొస్తామని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని మోదీ విమర్శించారు. త్వరలో కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మోదీ అక్కడి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక ప్రసంగం చేశారు. విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని వదిలిపెట్టబోం. వారిని ఇండియాకు తీసుకొస్తాం. పశ్చిమాసియా సంక్షోభంలో మిగిలిపోయిన భారతీయులకు తగిన సాయం అందిస్తున్నాం. వాళ్ల క్షేమం, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. గల్ఫ్ కంట్రీస్‌లో ఉన్న భారతీయుల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న అక్కడి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. మనవారి సేవలు గుర్తించి, తగిన సహాయం అందిస్తున్నాయి అక్కడి ప్రభుత్వాలు. ఆయా దేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలు కూడా నిరంతరం పని చేస్తున్నాయి. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ దీనిపై రాజకీయం చేస్తోంది. రెచ్చగొట్టేలా, బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారతీయుల విషయంలో రాజకీయం చేయడం తగదన్నారు. ఒకవైపు ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంటే ఈ అంశంలో రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. డ్రోన్ల తయారీలో దేశ యువత సాధిస్తున్న విజయాల గురించి కాంగ్రెస్ యువరాజు కి అవగాహన లేదు. కేరళ సహా అనేక రాష్ట్రాల్లోని స్టార్టప్‌లు డ్రోన్లు తయారు చేస్తున్నాయి. సంకుచిత మనస్తత్వం గలవారు ఇలాంటి దేశ ప్రగతిని చూడలేరు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి కేరళలో ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తాం. రాష్ట్రం పేరును కేరళ నుంచి కేరళంనకు మార్చినందుకు ఆనందంగా ఉంది. గత ప్రభుత్వాలు కేరళకు ఏమీ చేయలేదని మోదీ అన్నారు.

ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతోపాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. మరికొద్ది రోజుల్లో తమిళనాడు, కేరళలతోపాటు అసోం, మేఘాలయా, పుదుచ్చేరి అసెంబ్లీలకు మార్చి నుంచి మే మాసాల మధ్య ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారం అందుకోవాలని బీజేపీ, కాంగ్రెస్‌తోపాటు వామపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఆ క్రమంలో ప్రధాని మోదీ బుధవారం కేరళ, తమిళనాడుల్లో పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.



## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

### లోక్ భవన్‌లో తెలుగులో ప్రమాణం-సిఎం రేవంత్ తదితరుల హాజరు

హైదరాబాద్,**మార్చి11( రిపబ్లిక్ న్యూస్)**: తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు హాజరయ్యారు. ముందుగా పూర్తి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం మంత్రులతో కలసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఇక శివ్ ప్రతాప్ శుక్లా విషయానికి వస్తే.. ఆయన 73 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగిన నేత. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆయన, ఏబీవీపీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు సైతం వెళ్లారు. యూపీలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, కేబినెట్ మంత్రిగా, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2023-2026 మధ్య హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా తెలంగాణకు విచ్చేశారు.

## అత్యవసర చమురు నిల్వల విడుదల..

**మొదటిపేజీ తరువాయి**

అనుగుణంగా, ప్రపంచ మార్కెట్ స్థిరత్వం కోసం అవసరమైన చర్యలు తీసుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందని ఆ అధికారి తెలిపారు. ఐఈఏలో భారత్ అసోసియేట్ మెంబర్ మరియు ఇంటర్నేషనల్ ఎనర్జీ కోఆపరేషన్‌లో చురుకైన భాగస్వామి.పశ్చిమాసియాలో కొనసాతున్న యుద్ధం కారణంగా, చమురు సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి, ఇంధన మార్కెట్‌ను స్థిరీకరించడానికి సభ్య దేశాల అత్యవసర నిల్వల నుండి 400 మిలియన్ బ్యారెళ్ల చమురును మార్కెట్లోకి తీసుకురావడానికి ఐఈఏ సభ్యులు అంగీకరించారు. ఐఈఏ సభ్య దేశాలు 1.2 బిలియన్ బ్యారెళ్లకు పైగా అత్యవసర నిల్వలను కలిగి ఉన్నాయి.1974లో ఐఈఏ ఆవిర్భవించింది. నాటి నుంచి చమురు నిల్వలు విడుదల చేయడం ఇది ఆరవసారి. అంతకుముందు 1991, 2005, 2011, అలాగే 2022లో రెండుసార్లు అత్యవసర చమురు నిల్వలను విడుదల చేశాయి. పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో అత్యవసర చమురు నిల్వలను విడుదల చేయాలని ఐఈఏ బుధవారం నిర్ణయించింది.

## వీగిపోయిన అవిశ్వాసం

**మొదటిపేజీ తరువాయి**

అమిత్ షా సమాధానం ఇస్తున్న సమయంలో ప్రతిపక్షాలు తీవ్ర నినాదాలతో సభను అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.స్పీకర్ ఓం బిర్లా పక్షపాతంతో, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనికి 118 మంది విపక్ష ఎంపీలు మద్దతు తెలిపారు. నిన్న చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్, ఇది వ్యక్తిగతంగా బిర్లాను లక్ష్యం చేసుకోవడానికి కాదని, పార్లమెంట్ గౌరవాన్ని కాపాడటానికే అని పేర్కొన్నారు. దీనికి బదులిచ్చిన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, స్పీకర్ పనితీరును గట్టిగా సమర్థించారు.

అయితే, చర్చకు సమాధానమిచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్షాల ఆరోపణలను తీవ్రంగా తిప్పికొట్టారు. స్పీకర్ స్థానం అత్యంత పవిత్రమైందని, ఆయన నిర్ణయాలను సుప్రీంకోర్టులో సైతం ప్రశ్నించలేమని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో, నేటి కాంగ్రెస్ మిత్రపక్షాలైన సమాజ్‌వాదీ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలే స్పీకర్లపై అవిశ్వాసం పెట్టాయని గుర్తుచేశారు. ఆ సమయంలో స్పీకర్లు చైర్‌లోనే కూర్చోగా, ఈసారి ఓం బిర్లా మాత్రం తీర్మానంపై నిర్ణయం వెలువడే వరకు చైర్‌లో కూర్చోకుండా కొత్త పార్లమెంటరీ సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని ప్రశంసించారు.

ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అమిత్ షా లక్ష్యంగా చేసుకున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు రాహుల్ తరచూ విదేశీ పర్యటనలకు వెళ్తారని, బడ్జెట్, మహిళా రిజర్వేషన్ బిల్లు వంటి కీలక చర్చల్లో పాల్గొనడానికి ఎందుకు ఇష్టపడరని ప్రశ్నించారు. "సమావేశాలు వచ్చినప్పుడల్లా ఆయన విదేశీ పర్యటనలు ప్లాన్ చేసుకుంటారు. మరి విదేశాల నుంచి ఇక్కడ మాట్లాడతారా?" అని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.మొత్తం మీద స్పీకర్‌ను ఇరుకున పెట్టాలనుకున్న ప్రతిపక్షాల వ్యూహం ఫలించలేదు. పైగా ప్రభుత్వ ఎదురుదాడితో ప్రతిపక్షాలే ఆత్మరక్షణలో పడినట్లు కనిపించింది. ఈ పరిణామం విపక్షాలకు రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది.

## వివేకా హత్య కేసులో దర్యాప్తు ముగిసింది!

**మొదటిపేజీ తరువాయి**

ఈ వాదనతో వివేకా కుమార్తె నర్రెడ్డి సునీతారెడ్డి తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా విభేదించారు. తమ అభ్యంతరాలపై స్పష్టత రాలేదని.. ఈ కేసులో తమ వద్ద కీలక మెటీరియల్ ఉందని తెలిపారు. నిందితుల ప్రమేయానికి సంబంధించి కీలక ఆధారాలు ఉన్నందున.. వాటిని పరిగణనలోకి తీసుకుని వారికిచ్చిన బెయిల్ రద్దు చేయాలని కోరారు. నిందితులు గతంలో కేసును ప్రభావితం చేసిన అంశాలను గమనంలోకి తీసుకోవాలన్నారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి (ఏ-5), వైఎస్ అవినాశ్‌రెడ్డి (ఏ-8), వైఎస్ భాస్కర్‌రెడ్డి (ఏ-7), గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి (ఏ-6), యాదాటి సునీల్ యాదవ్(ఏ-2), గంగిరెడ్డి(ఏ-1)లకు దిగువ కోర్టు ఇచ్చిన బెయిళ్లను రద్దు చేయాలని సునీతారెడ్డి, సీబీఐ వేర్వేరు పిటిషన్లు దాఖలుచేయడం తెలిసిందే. కేసులో అన్ని కుట్రకోణాలను వెలికితీసేంతవరకూ సీబీఐ దర్యాప్తు జరిపేలా ఆదేశాలివ్వాలని సునీతారెడ్డి కోరగా.. హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టు నిరాకరించింది. కేవలం ఇద్దరి పాత్రను వెలికితీసేంతవరకే దర్యాప్తు జరపాలని సీబీఐని ఆదేశించింది. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌తో పాటు అన్ని వ్యాజ్యాలనూ కలిపి బుధవారం జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. అన్నీ సుప్రీంకోర్టులోనే తేల్చుకోవాలనుకోవడం సరికాదని, దిగువ కోర్టుకు వెళ్లాలని స్పష్టంచేసింది. బెయిల్ రద్దు చేయాలని కోరుతూ దాఖలైన అన్ని పిటిషన్లనూ కొట్టివేస్తున్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో.. దర్యాప్తు పూర్తయిన నేపథ్యంలో కింది కోర్టులో విచారణను ఇకపై వేగవంతం చేయాలని ఆదేశించింది. సీఆర్‌పీసీ సెక్షన్ 207 కింద నిందితులకు చార్జిషీట్లు, ఇతర ఆధారాల పత్రాలను అందజేసే ప్రక్రియను నాలుగు వారాల్లోగా పూర్తి చేయాలని సీబీఐ ప్రత్యేక కోర్టుకు సూచించింది. ఇది ముగిసిన వెంటనే, వీలైనంత వేగంగా కేసు ట్రయల్ ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించింది.

## వంట గ్యాస్‌పై ప్రజల్లో ఆందోళన అవసరం లేదన్న కేంద్రం

**మార్చి11( రిపబ్లిక్ న్యూస్)**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో దేశవ్యాప్తంగా వంట గ్యాస్‌పై ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. బుకింగ్ చేసిన రెండున్నర రోజుల్లో వంట గ్యాస్ సిలిండర్ డెలివరీ అవుతుందని తెలిపింది. ఎల్పీజీ ఉత్పత్తిని 25 శాతం పెంచాలని చమురు కంపెనీలను ఇప్పటికే ఆదేశించినట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్, ముడి చమురు, వంట గ్యాస్ సరఫరా విషయంలో ఆందోళన అవసరం లేదని తెలిపింది.కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఇంధన సరఫరా సజావుగా సాగేలా చూడాలని సూచించింది. దేశీయ అవసరాలకు కావాల్సిన ముడి చమురులో 75 శాతానికి పైగా హోర్ముజ్ జలసంధికి సంబంధం లేని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపింది. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీలు, చీఫ్ సెక్రటరీలను ఆదేశించింది.

గ్లోబల్ షిప్పింగ్ మార్గాల్లో ఆటంకాలు ఉన్నప్పటికీ, భారత్‌కు ముడి చమురు దిగుమతులు నిరంతరాయంగా అందుతున్నాయని కేంద్ర పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత్‌కు చమురు తీసుకువచ్చే అదనపు కార్గో షిప్‌లు కూడా వస్తున్నాయని వెల్లడించారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతున్నప్పటికీ మన దేశంలో ఇంధన అవసరాలకు ఎలాంటి ఇబ్బంది లేదని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

## పెట్టుబడుల పేరుతో మభ్యపెడుతున్నారు

**మొదటిపేజీ తరువాయి**

తాను చెప్పిన విషయాలనే కాగ్ రిపోర్టు చెప్పింది అని అన్నారు. 2023-2024లో ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.2,36,486 కోట్లు అని తెలిపారు. 2023-2024లో రాబడులు రూ.1,70,767 కోట్లు, చంద్రబాబు వచ్చాక తొలి ఏడాది ఖర్చు రూ.2,49,906 కోట్లు అని, రాబడులు రూ.1,68,024 కోట్లు మాత్రమేనన్నారు.

వైసిపి మీద తప్పుడు ప్రచారాలు చేస్తూ మరోవైపు ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్నారని, చేస్తున్న అప్పుల్ని బయటకు రానీయకుండా దాచేసే ప్రయత్నం చేస్తున్నారు అని చెప్పారు. 2024-25లో చేసిన బడ్జెట్ అప్పులు రూ.60,485 కోట్లని వీళ్ల ప్రభుత్వం చెబుతోందని, కాని కాగ్ మాత్రం ఆ ఏడాదిలో చేసిన అప్పులు రూ.81,071 కోట్లని తేల్చిచెప్పింది అని వైఎస్.జగన్ అన్నారు. చంద్రబాబు హయాంలో రెవిన్యూ లోటు రూ.60,285కోట్లు అని అన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గింది, ఖర్చులు పెరిగాయని విమర్శించారు.

సిఎం చంద్రబాబు వచ్చాక రెవిన్యూ లోటు 56 శాతం పెరిగిందన్నారు. రాబడులు తగ్గాయని, ద్రవ్య లోటు 30 శాతం పెరిగిందని తెలిపారు. కోవిడ్ ఉన్నా.. ఆదాయాలు తగ్గినా తాము హామీలు నెరవేర్చామని కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మారిందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పులు అమాంతం పెంచారని ధ్వజమెత్తారు. నెట్ బారో సీలింగ్ పరిధి దాటిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత వరకు అప్పు తీసుకోవచ్చో కేంద్ర ప్రభుత్వం విధించే ఆ పరిమితి నెట్ బారో సీలింగ్ పరిధి దాటిందని చెప్పారు. చంద్రబాబు అండ్ కో దోచిపెట్టడమే సరిపోతుందని ఎద్దేవా చేశారు. మట్టిని, ఇసుక, భూములు, లిక్కర్ దేన్నీ వదలడం లేదు అని ఆరోపించారు. అన్నింట్లో దోపిడీయేనన్నారు. ప్రభుత్వానికి ఆదాయానికి ఎలా వస్తుంది, ప్రజలకు సంక్షేమం ఎలా అందుతుంది, వీళ్ల దోపిడికి వైజాగ్‌లో జరిగిన భూదోపిడీయే నిదర్శనం అని అన్నారు. ఓవైపు తమపై తప్పుడు ప్రచారాలు చేస్తారని మండిపడ్డారు. అప్పులు చేస్తారు ? ఆ అప్పులు బయట పడకుండా దాచేసే ప్రయత్నం చేస్తారు అని నిప్పులుచెరిగారు. కాగ్ రిపోర్టులో అప్పులు రూ.81,082.51 కోట్లు, కానీ అసెంబ్లీలో రూ.60,485.40 కోట్లు ఉందన్నారు. సుమారు రూ.20 వేల కోట్లు వ్యత్యాసం ఉంది అని అన్నారు. 16 రోజుల అసెంబ్లీ సమావేశాలతో ప్రజలు ఒరిగింది సున్నా అని విమర్శించారు. 2024-25లోనే పరిమితికి మించి రూ.17,953 కోట్లు అధికంగా అప్పులు తీసుకువచ్చారని? ఇక 2025-26 ఏడాదిలో పరిస్థితి ఇంతకన్నా కూడా ఘోరంగా ఉంది అని చెప్పారు. ఈ రెండేళ్లలో చంద్రబాబు తెచ్చిన మొత్తం అప్పులు రూ.3.2 లక్షల కోట్లు అని అన్నారు. తమ హయాంలో చేసిన అప్పుల్లో 96 శాతం అప్పులు ఈ రెండేళ్లలోనే చేశారు అని తెలిపారు. తమ ఐదేళ్ల కాలంలో చేసిన అప్పులు కేవలం రూ.3.31 లక్షల కోట్లు మాత్రమేనన్నారు. ఎవరు జాగ్రత్తగా ఆర్థిక వ్యవస్థను నిర్వహించారు, ఎవరు ఆర్థిక వ్యవస్థను డ్యామేజ్ చేశారన్నది కళ్లకు కట్టినట్టు కనిపిస్తోందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడంలేదు అని చెప్పారు. విచ్చలవిడిగా జరుగుతున్న అవినీతి, దోపిడీ కారణంగా రాష్ట్రానికి ఆదాయాలు రావడం లేదు అని అన్నారు. వనరులన్నింటినీ కూడా దోచేసి సొంత జేబులు నింపుకుంటున్నారు అని దుమ్మెత్తిపోశారు. ఇసుక, మట్టి, సిలికా, క్వార్ట్జ్, లెటరైట్, గ్రానైట్, లిక్కర్, భూములు, అధిక రేట్లకు పీపీఏలు దేన్నీ వదిలిపెట్టడంలేదు అని చెప్పారు. దోపిడీ జరిగితే, ప్రభుత్వానికి ఆదాయాలు ఎలా వస్తాయి ? సంక్షేమం, అభివఅద్ధి ఎలా నడుస్తుంది ? అని ప్రశ్నించారు. విశాఖపట్నంలో అత్యంత విలువైన భూములను కారుచవకగా కట్టబెడుతూ దోపిడీకి పాల్పడుతున్నారు అని ఆరోపించారు. రూ.5 వేల కోట్ల విలువ చేసే 54 ఎకరాల ప్రభుత్వ భూములను చంద్రబాబు బంధువు కబ్జాచేస్తున్నారు అని జగన్ ఆరోపించారు. ప్రొ÷-లకెయిన్‌లతో లెవల్ చేసి, ప్రభుత్వం పెట్టిన బోర్డులను పీకేసి ఆక్రమించు కుంటున్నారు అని అన్నారు. ఇంత బహిరంగంగా ఒక ముఖ్యమంత్రి, ఆయన బంధువు, లోక్‌సభ ఎంపీ కలిసి ప్రజల ఆస్తులను దోచేస్తున్నారు అని చెప్పారు. ప్రభుత్వంతోపాటు వ్యవస్థలన్నీ చోద్యం చూస్తున్నాయని మండిపడ్డారు. ప్రజల ఆస్తులను రాబందుల్లా కొల్లగొడుతున్నారు అని ధ్వజమెత్తారు. ఆర్‌బీఐ అడ్వాన్స్‌లమీద ఆధారపడకుండా, రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో,మినిమం బ్యాలెన్స్ నగదు నిల్వ ఉండే రోజులు పడిపోయాయన్నారు. ఏ కష్టాలు లేనప్పటికీ 2024-25లో నగదు నిల్వలున్న సమయం కేవలం 8 రోజులకు పడిపోయిందన్నారు. 365 రోజుల్లో 357 రోజులు మినిమం బ్యాలెన్స్ కూడా ట్రెజరీల్లో లేవు అని చెప్పారు.

## క్షేత్రస్థాయికెళ్ళండి

**మొదటిపేజీ తరువాయి**

మరింత తగ్గిస్తాం అని తెలిపారు. మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టి ప్రభత్వ విధానాలపై క్లారిటీ ఇస్తున్నామని తెలిపారు. వెల్ఫేర్, డెవలప్‌మెంట్, గుడ్ గవర్నెన్స్ బ్యాలెన్సింగ్ చాలా అవసరమని చెప్పారు. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ ఈరోజు రీయాలిటీగా మారుతోందని సీఎం అన్నారు. 'పర్వాలేదు' అనే ఉదాసీనత కూడా చేయాల్సిన పనులపై ప్రభావం చూపుతాయని తెలిపారు. గతంలో విజన్ 2020 పెట్టినప్పుడు చాలామంది విమర్శించారని.. ఇప్పుడు అది ఫలితాన్ని ఇవ్వడంతో 2047వైపు అందరూ చూస్తున్నారని సీఎం అన్నారు.

ఈ కాన్ఫరెన్స్‌లో నిర్ధిష్టమైన టార్గెట్‌లను ఫిక్స్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈసారి 15 పాయింట్లను ఈ ఏడాది లక్ష్యాల కింద ఇస్తున్నట్లు చెప్పారు. 20 నెలల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని అన్నారు. ఏ సంక్షేమ కార్యక్రమం ఎప్పుడు చేస్తామో ముందే చెబుతామని.. దానికి తగ్గ ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఈ నెలలో 13వ 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు సీఎం. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్మును జమ చేస్తుందన్నారు. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులతో కలిసి 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని సమర్థంగా తీసుకెళ్దామని సీఎం తెలిపారు. ఖరీఫ్‌కు ఇప్పటి నుంచే ప్రిపరేటరీ వర్క్ చేయాలని సీఎం సూచించారు. మే 15న నీటిని విడుదల చేస్తున్నామని, ఈ సీజన్లో ముందుగానే నీరు ఇస్తామన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తామని చెప్పారు. దివ్యాంగులకు 'ఇంద్రధనస్సు' పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. చరిత్రలోనే తొలిసారి విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీలను ప్రవేశపెట్టామని.. వినియోగ దారులకు బెనిఫిట్ వచ్చేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యుత్ చార్జీలను 39 పైసలు తగ్గిస్తున్నామని.. తద్వరా వినియోగదారులపై భారం భారీగా తగ్గనుందన్నారు. 6 లక్షల సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలనేది టా÷-గ్గ÷ట్‌గా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని నిర్ణయించామని సీఎం అన్నారు. అయితే ఏడాదిలోనే లక్షా 15వేల మందిని తయారు చేశామన్నారు. ఈ ఏడాది 5 లక్షల మందిని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఎస్టోనియా, ఇజ్రాయిల్, సింగపూర్‌లు ఎంట్రపెన్యూర్‌లను తీసుకువచ్చారని.. ఏపీలో కూడా ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినట్టు అగ్రిటెక్ కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా తేవాలనే ఆలోచన ఉందని

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పాదన ఓ సంపాదనా మార్గంగా మారాలని సీఎం చంద్రబాబు అన్నారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటప్రెన్యూర్ కింద 1.12 లక్షల మంది మహిళా మైక్రో ఎంటప్రెన్యూర్‌లు తయారయ్యారని తెలిపారు. మే 15 నుంచే సాగుకు సిద్ధం అవుదామని.. ఏఐ అగ్రానమిస్ట్ సేవలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతీ వ్యవసాయదారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. సమర్థ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశమని.. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.82 మీటర్ల మేర భూగర్భజలాలు గడిచిన రెండు నెలల్లో పెరిగాయన్నారు. మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయని వెల్లడించారు. 90 రోజుల పాటు ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ నీటి సంరక్షణా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నో సబ్ మె÷-జ్గ÷న్స్ విధానంలో కాలువల పూడికలు, చెరువుల లింకేజి లాంటి కార్యాచరణ చేపట్టాలన్నారు.

## ప్రజల ఆకాంక్షే 'మనమిత్ర'

**మొదటిపేజీ తరువాయి**

ఇండియా, సౌత్‌ఈవీస్ట ఆసియా హెడ్ సంధ్యా దేవనాథన్ సంధానకర్తగా వ్యవహరించారు. ఫైర్‌సైడ్ చాట్‌లో సంధ్యా దేవనాథన్ అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సూటిగా సమాధానమిచ్చారు. "యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు నాకు వాట్సాప్ గవర్నెన్స్ ఆలోచన వచ్చింది. ఒక బటన్ నొక్కితే కిరాణా సరుకులు, టాక్సీలు వస్తున్నాయి. సినిమాలు చూడగలుగుతున్నాం. మరి పౌరసేవలను అందించడంలో ప్రభుత్వం ఎందుకు చురుకుగా వ్యవహరించడం లేదు? అని పాదయాత్ర సమయంలో ప్రజలు నన్ను అడిగారు. పౌరసేవలను సులభతరం చేసి ఈజ్ ఆఫ్ లివింగ్ కల్పిస్తామని అప్పట్లో ప్రజలకు వాగ్దానం చేశాను. సీఎం చంద్రబాబు ఎప్పుడూ 'ముందుగా వాట్సాప్ గవర్నెన్స్ తీసుకురండి' అని చెప్పేవారు. ఇక్కడ అతిపెద్ద సవాలు అంతర్గత రాజకీయాలు. వ్యవస్థపై నియంత్రణ ఉంచుకోవాలని ప్రతిశాఖ కోరుకుంటుంది. అందరినీ కూర్చోబెట్టి చర్చించి, వారి ఏపీఐ (అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేవీస)లను తెరిచేలా చేయడమే అతిపెద్ద సవాలు. నేను మంత్రులు, కార్యదర్శులతో చర్చలు జరిపి, ఇది సీఎం ఆదేశం అని చెప్పాను. ప్రజలకు సేవలు అందుబాటులో ఉంచుదామన్నాను. మేం మొదట ప్రజలకు ఎక్కువగా ఉపయోగపడే సేవలతో మొదలుపెట్టాం. ఇప్పుడు మెనూ ఆధారిత విధానం నుంచి ఏఐ ఆధారిత విధానానికి వెళ్లాలనుకుంటున్నాం. దీనికి రాజకీయ సంకల్పం చాలా ముఖ్యం.

**గ్రామీణులకు వాట్సాప్ సేవలు..**

గ్రామీణ వినియోగదారులు కూడా ఇప్పుడు వాట్సాప్ సేవలకు అలవాటుపడుతున్నారు. రైతులు ఏయే ప్రభుత్వ సేవలకు అర్హులో అర్థం చేసుకోవడానికి ఇది చాలా కీలకం. పథకాల ద్వారా లబ్ధి పొందా రో లేదా అని తెలుసుకోవడానికి వారిని స్వయంగా సంప్రదించవచ్చు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండానే తమ ఫోన్ నుంచే ఫిర్యాదులు చేయవచ్చు. ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి. ఎన్ని పరిష్కారమయ్యాయి అని చూసేందుకు ఇది తోడ్పడింది. ఇదంతా ఆన్‌లైన్‌లో చేయడానికి తగినంత రక్షణ ఉంటుంది. వాట్సాప్ గవర్నెన్స్‌లో పౌరసేవల సంతృప్తి స్కోర్‌లు మెరుగుపడుతున్నాయి." అని లోకేశ్ చెప్పారు.

రిపబ్లిక్



# కనివిని ఎరుగని రీతిలో వేడుకగా
# గంగమ్మ జాతర..

- జమీందారులతో కలిసి తొలి పూజలో పాల్గొన్న మాజీ మంత్రి - పెద్దిరెడ్డి దంపతులు
- కుటుంబ ఆచారం మేరకు అమ్మవారికి సారె సమర్పణ..
- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో భారీ భద్రత ఏర్పాట్లు..



















**ఏపీ బ్యూరో, మార్చి 11 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- పుంగనూరులో సుగుటూరు గంగమ్మ జాతర వైభవంగా ప్రారంభమైంది. ఈ జాతర ఏర్పాట్లకు 15 రోజుల నుంచి పోలీసు యంత్రాంగం, మున్సిపల్ శాఖ ముమ్మర ఏర్పాట్లు చేసేందుకు ఎంతగానో శ్రమించారు. 15 రోజులు పడిన శ్రమకు గడియ రానే వచ్చింది. జమిందారు ప్యాలెస్‌లో భక్తుల దర్శనార్థం గంగమ్మ ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రాత్రి జమిందారు వంశీకులైన సోమశేఖర్ చిక్కరాయల్, మల్లికార్జున చిక్కరాయల్ వారి కుటుంబీకులతో కలిసి రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్వర్ణమ్మ దంపతులు ప్యాలెస్ లో తొలి పూజలో పాల్గొన్నారు. మునుపటి లాగానే పెద్దిరెడ్డి ఇంటి ఆచారం ప్రకారం అమ్మవారికి సారె సమర్పించారు. చిత్తూరు మాజీ ఎంపీ ఎన్.రెడ్డెప్ప, తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, జానపద కళల అకాడమీ మాజీ చైర్మన్, వైసీపీ సీనియర్ నేత కొండవీటి నాగభూషణం, మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా, పుంగనూరు ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, వెంకటరెడ్డి యాదవ్, బైరెడ్డిపల్లి బ్రదర్స్ రెడ్డప్ప, కృష్ణమూర్తి, కౌన్సిలర్లు జయకుమార్, పూల త్యాగరాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆవుల అమరేంద్ర, తంబళ్లపల్లి నియోజకవర్గ వైసీపీ లీగల్ సెల్ అడ్వకేట్ నల్లగట్ల సింగరయ్య దంపతులు, పట్టణ ప్రముఖులు అమ్మవారిని పూజించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఏడాది ప్యాలెస్ ముందే
భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆధ్వర్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. బ్యారికేడ్లు ఏర్పాటు చేసి భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చాందినీబండిపై గంగమ్మను తేరువీధి, సుబేదారువీధి, కుమ్మరవీధుల నుంచి తిరిగి నగరి ప్యాలెస్ వరకు ఊరేగించారు. అమ్మవారి ఊరేగింపులో జంతుబలులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా పట్టణంలోని శక్తి అమ్మవార్లుగా నలుదిక్కుల్లో కొలువైన అష్టగంగమ్మల ఆలయాలకు ప్రజలు భారీగా తరలి మొక్కులు తీర్చుకోవడంతో ఆలయాలు కిటకిటలాడాయి.

### స్థల పురాణం..

ఇక స్థల పురాణ ప్రకారం ఏపీ, కర్ణాటక సరిహద్దుల్లోని సుగుటూరు నుంచి పాలన నిమిత్తం చిన్న తిమ్మరాయులు గంగమ్మ వారి కులదైవమైన వీరభద్ర విగ్రహాలతో పుంగనూరుకు బయలుదేరారు. మార్గమధ్యంలో అమ్మవారి విగ్రహ శిలలు తరలిస్తున్న బండి మరమ్మతులకు గురికావడంతో ఆయన అక్కడే నిద్రించారు. ఆయనకు అమ్మవారు కలలో కనిపించి ఇక్కడే ప్రతిష్ఠించాలని కోరడంతో ఆయన ప్రతిష్ఠించిన స్థలమే సుగుటూరు గంగమ్మ ఆలయంగా ప్రాముఖ్యత పొందిందని స్థల పురాణమని పెద్దలు చెప్పబడుతారు.

### రాష్ట్రంలోనే జాతర్ల నిర్వహణలో అత్యంత ప్రాముఖ్యత..

రాష్ట్రంలోనే జాతర్ల నిర్వహణలో అత్యంత ప్రాముఖ్యత పొందిన పుంగనూరులో కనివిని ఎరుగని రీతిలో అత్యంత వైభవంగా జరిగే ఈ జాతరకు పొరుగు జిల్లాల నుంచే కాకుండా, కర్ణాటక తమిళనాడు నుండి కూడా భక్తులు పోటెత్తారు. ఆనాటి నుంచి వస్తున్న ఆనవాయితీ గా నేటికీ ఈ జాతరను స్థానిక జమీందారులు సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు.

### నేటికీ యాదవుల పూజారులు..

నేటికీ యాదవులే పూజారులుగా కొనసాగుతున్నారు. గూడూరు పల్లి, అలజనేరు యాదవులు నాటి నుంచి ఆలయంలో జాతర సందర్భంగా పూజలు చేస్తున్నారు. ఆది నుంచి తొలి ఘట్టం బేస్తవారిదే. బేస్తవారి ఆడబిడ్డగా నలుగు పెట్టి గరిగెలు చెల్లించిన తర్వాతే ఆలయంలో పూజలు ప్రారంభమవుతాయి. కోపవర్తులైన సుగుటూరు గంగమ్మ, నడివీధి గంగమ్మలను ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే జనాల్లోకి తీసుకొస్తారు. మిగిలిన రోజుల్లో వారిని గృహనిర్బంధంలో ఉంచుతారు. శివరాత్రి పర్వదినానికి పక్షం రోజుల తర్వాత తొలి, మలి చాటింపుతో అమ్మవారిని వెలుపలకి తీసుకొస్తారు. జమీందారీ తొలి సంతతి వారు తొలి పూజ చేసి పురవీధుల్లో ఊరేగించి అమ్మవారిని కొలువుంచుతారు. జాతర సందర్భంగా పట్టణంలోని అష్టదిక్కుల్లో దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

### జంతుబలులిచ్చి మొక్కలు తీర్చుకున్న భక్తులు..

బుధవారం అమ్మవారి ఊరేగింపులో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు జంతుబలులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా పట్టణంలోని శక్తి అమ్మవార్లుగా నలుదిక్కుల్లో కొలువైన అష్టగంగమ్మల ఆలయాలకు ప్రజలు భారీగా తరలి మొక్కులు తీర్చుకోవడంతో ఆలయాలు కిటకిటలాడాయి. భక్తుల దర్శనార్థం అమ్మవారిని బుధవారం ఒక్కరోజే ఉంచుతారు. అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో గంగమ్మను ఊరేగింపుగా తీసుకెళ్లి తూర్పుమొగసాల సమీపంలోని చాముండేశ్వరి అమ్మవారి కోనేరులో జలాభిషేకం నిర్వహించి తిరిగి గురువారం తెల్లవారుజామున ఉత్సవవిగ్రహాన్ని ప్యాలెస్‌లో భద్రపరుస్తారు. అమ్మవారి దర్శనం మళ్లీ వచ్చే ఏడాది గంగజాతరకే లభిస్తుంది. అంతవరకు అమ్మవారి విగ్రహం లేకుండా సుగుటూరు గంగమ్మ ఆలయం ఉంటుంది.

### కిక్కిరిసిన జనం..

గంగమ్మ జాతర సందర్భంగా మంగళవారం జమిందారి ప్యాలెస్, తేరువీధి, నాగపాళ్యం, సెంటర్, తూర్పుమొగసాల, ఇందిరా సర్కిల్, మున్సిపల్ బస్టాండు ప్రాంతాలు జనంతో కిటకిటలాడాయి. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో కొద్దిగా అవాంతరాలు ఎదురయ్యాయి. బసవరాజ ప్రభుత్వ కాలేజీ ఆవరణలో ఉదయం నుంచి సాయంత్రం వరకు గొర్రెపొటేళ్ల కొనుగోళ్లు, విక్రయాలు జరిగాయి. పొటేళు రూ.4 వేల నుంచి రూ.35 వేలు, కశ్మీర్ మేకపోతు రూ.39 వేల వరకు అమ్ముడుపోయాయి. ఈ కార్యక్రమ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, పుంగనూరు సీఐ సుబ్బరాయుడు, ఎస్ఐ అన్సర్ భాష మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..

# 16 న విజయవాడలో రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్

**రాష్ట్రంలోని అన్ని జిల్లాల కేంద్రాల్లో ఇఫ్తార్ ఏర్పాట్లు -ఇఫ్తార్ ఏర్పాట్ల కోసం రూ. 1.50 కోట్లు విడుదల**

**అమరావతి మార్చి11 (రిపబ్లిక్ న్యూస్) :**
పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ.1.50 కోట్ల నిధులను విడుదల చేసింది.ముస్లిం మైనారిటీలకు అత్యంత భక్తిశ్రద్ధలతో కూడిన రంజాన్ మాసంలో సాయంకాలం ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 16వ తేదీన రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవాడలో ఏ-కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించేందుకు నిర్ణయించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు రానున్న 4, 5 రోజులలో జిల్లా స్థాయి ఇఫ్తార్ కార్యక్రమాన్ని వారికి అనువైన రోజున నిర్వహిస్తారు. ఇఫ్తార్ ను జిల్లాస్థాయిలో ఆయా జిల్లాల కలెక్టర్లు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా , మనోరంజకంగా నిర్వహించాలని న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశించారు.



**రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు రూ.75 లక్షలు**

విజయవాడ ఏ- కన్వెన్షన్ సెంటర్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేయబోయే రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కార్యక్రమానికి రూ. 75 లక్షలు మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఇఫ్తార్ కోసం ప్రభుత్వం విడుదల చేసిన రూ. 1.50 కోట్లు మొత్తంలో రాష్ట్ర స్థాయి ఇఫ్తార్ నిర్వహణ కు పోను,మిగతా రూ. 75 లక్షలు మొత్తాన్ని జిల్లాల వారీగా కేటాయించి ఆయా జిల్లాల కలెక్టర్ల నేతృత్వంలో జిల్లాస్థాయిలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. ఇఫ్తార్ నిర్వహణకు నిధులు కేటాయిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లకు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులకు నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అప్పజెప్పడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. వివిధ వర్గాల ప్రజలు ఇఫ్తార్ కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా ప్రజలందరిలో మత సామరస్యం, సోదరభావం, ఐక్యతాభావం పెంపొంది, తద్వారా సమాజ పురోగతి మరింత ముందుకు సాగుతుందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# బాధ్యతాయుత పాత్రలో ఆశా వర్కర్లు .
## డాక్టర్ రాజశేఖర్.



**ఓబులవారిపల్లి మార్చి 11 రిపబ్లిక్ న్యూస్.**
గ్రామీణ ప్రాంతాల్లో ఆశ వర్కర్ల పాత్ర చాలా బాధ్యతాయుతమైనదని వారు చేస్తున్న సేవ కీలకమైనదని ముక్కవారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ అన్నారు ఓబులవారిపల్లి మండలం ముక్క వారి పల్లి పంచాయతీ ముక్క వారి పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బుధవారం ఆశా వర్కర్ల సమావేశంలో డాక్టర్ రాజశేఖర్ ప్రసంగించడం జరిగినది ఈ సందర్భంగా ఆశ వర్కర్ల పనితీరును, కృషి పట్టుదలను ప్రశంసిస్తూ వారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆశ వర్కర్లు ఇంటింటి సర్వే చేస్తూ గర్భవతులను, బాలింతలను గుర్తించడం, వారి పేర్లు నమోదు చేయడం గర్భవతులు ప్రసవ సమయంలో ప్రైవేటు వైద్యశాలకు వెళ్లకుండా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవడం, టీబి,క్యాన్సర్ వంటి రోగాలను గుర్తించి పై అధికారులకు సమాచారం తెలియజేయడం వారికి ఆరోగ్య సూచనలు సలహాలు ఇవ్వడం పౌష్టికాహారం చిన్న పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు శుభ్రత పరిశుభ్రత పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ఇలాంటి ఎన్నో సేవలు ఆశ వర్కర్లు గ్రామాలలో ఎండ,వాన,అనక తిరుగుతూ సేవ చేస్తున్నారు, అందుకే వారి పాత్ర గ్రామాలలో ముఖ్యమైనదని తెలియజేస్తున్నాను అన్నారు, అనంతరం సమావేశం ఆశ వర్కర్లు ఆరోగ్య కేంద్రం సిబ్బంది డాక్టర్ రాజశేఖరకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది.

# ముడుపులకు ప్రాధాన్యం -గిరిజనులకు అన్యాయం

## కామ్రేడ్ల నిరసన.



**ఓబులవారిపల్లి మార్చి 11 రిపబ్లిక్ న్యూస్.**
గత 30 సంవత్సరాలుగా గిరిజనులు వ్యవసాయం చేసుకుంటున్న భూములను రాజకీయ నాయకుల అండ ప్రభుత్వ అధికారుల దండ తో భూకబ్జాదారుడు గిరిజనుల భూములను ఆక్రమించుకోవడం నీచ్చ మైనా సిగ్గుచేటని సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, అన్నమయ్య జిల్లా ఏఐటియు సి అధ్యక్షుడు టి రాధాకృష్ణ, బి కే యం యు రైల్వేకోడూరు కార్యదర్శి జయరామయ్య ఆరోపించారు, పుల్లంపేట మండలం రంగంపల్లి పంచాయతీ రెవెన్యూ గ్రామం లోని కరివేపాకు రాచపల్లి ఎస్టి కాలనీ గ్రామస్తులు వ్యవసాయం చేసుకుంటున్న భూములను కబ్జా చేసి న కబ్జాదారుడు పుల్లంపేట విద్యుత్ అధికారులతో కుమ్ముక్కయ్ విద్యుత్ అధికారులు ప్రలోభాలకు లోనై కబ్జాదారుడు కబ్జా చేసిన గిరిజనుల భూమిలో రాత్రికి రాత్రి ట్రాన్స్ఫార్మర్లు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడం అంటే కబ్జాదానికి తొత్తులుగా వ్యవహరించడమే అన్నారు,వెంటనే ట్రాన్స్ఫర్ అక్కడి నుండే తొలగించాలని బుధవారం ఉదయం 10 గంటలకు పుల్లంపేట విద్యుత్ ఏఈ కార్యాలయం దగ్గర నిరసన తెలుపుతూ వినతి పత్రం అందజేయడం జరిగినది ఈ సందర్భంగా ఏ ఐ టి యు సి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు టి రాధాకృష్ణ. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. బి కే యం యు రైల్వే కోడూరు నియోజకవర్గం ఎం జయరామయ్య మాట్లాడుతూ రంగంపల్లి గ్రామ పంచాయితీ లో నివసిస్తున్న కరేపాకు రాచ పల్లి ఎస్టీ కాలనీ వాసులు గ్రామం ప్రక్కనే రెవెన్యూ సర్వేసం. 585లో ఉన్న భూమి ఎస్టీలకే ఇవ్వాని గతంలో సబ్ డివిజన్ చేసి జరగబోయే ఎనిమిదో విడత అసైన్మెంట్ కమిటీలో భూ పంపిణీ చేస్తామన్నారు, కరేపాకు రాచపల్లె గిరిజన బిడ్డలకు పట్టాలలు మంజూరు చేస్తామని గతంలో ఉన్న రెవెన్యూవారు హామి ఇవ్వడం జరిగినది అప్పటి నుండి ఇప్పటికి వరకు సదరు భూమిని గిరిజన బిడ్డలు పట్టాల కోసం ఎదురు చూస్తున్నరన్నారు కొంతమంది ఒక రాజకీయ నాయకుడు అండతో భూకబ్జాదారులు సదరు భూమిని కబ్జా చేసేందుకు రాత్రికి రాత్రే ట్రాన్స్ఫారం పెట్టడం జరిగినది అన్నారు. తరువాత ఎన్నో సార్లు పుల్లంపేట కరెంట్ూజు కి గిరిజన బిడ్డలు ఎన్నో వినితి పత్రాలు అందజేయగా వాళ్లను చిన్నచూపు చూస్తూ పట్టించుకోకుండా రాజకీయ నాయకులకుఅండగా నిలబడి గిరిజన బిడ్డలను చిన్నచూపు చూస్తూ గిరిజనులకు న్యాయం చేయకుండా భూ కబ్జాదారులకు అనుగుణంగా మారి వారు ఇచ్చిన ముడుపులు తీసుకుని గిరిజన బిడ్డలకు అన్యాయం చేస్తున్నటువంటి పుల్లంపేట కరెంట్ ఏఈ పై ఉన్నత అధికారులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకుని గిరిజన బిడ్డలు అనుభవం లో ఉన్నటువంటి భూమిని కబ్జా చేయాలని చూస్తున్నటువంటి కబ్జాదారుల పైన రెవెన్యూ యంత్రాంగం తగు చర్యలు తీసుకుని అక్కడే ఉన్న ట్రాన్స్ఫారాలను వెంటనే తొలగించి గిరిజన బిడ్డలకు న్యాయం చేయవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. బి కే యం యు వ్యవసాయ కార్మిక సంఘం తెలియజేసుకుంటున్నాం అలా జరగని పక్షంలో మార్చి 30 తేదీ సోమవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గిరిజన బిడ్డలను కలుపుకొని పుల్లంపేట కరెంట్ ఏఈ కార్యాలయాన్ని ముట్టడింపు కార్యక్రమం చేపట్టి దొంగ ట్రాన్స్ఫారం ను తొలగించేంతవరకు కరెంట్ ఏఈ కార్యాలయం ముట్టడిస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. వ్యవసాయ కార్మిక సంఘం హెచ్చరిం చారు ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల పార్టీ కార్యదర్శి రాజబోయిన సెల్వన్ కుమార్. డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు కటారి గోపాల్. దార్ల నాగేశ్వరరావు. పుల్లంపేట మండల పార్టీ సహాయ కార్యదర్శి పెంచలయ్య. వెంకటరమణ. కరేపాకు ఎస్టీ కాలనీవాసులు పాల్గొనడం జరిగినది

# అమరావతిలో భారీ అగ్నిప్రమాదం

**ఎల్ అండ్ టి స్టాక్ పాయింట్‌లో పైపులు దగ్ధం**

**సకాలంలో మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది**



**అమరావతి,మార్చి11( రిపబ్లిక్ న్యూస్)**
రాజధాని ప్రాంతంలో అగ్నిప్రమాదం కలకలం రేపింది. వెలగపూడి ఎన్ 9 జంక్షన్ వద్ద ఉన్న ఎల్ అండ్ టి స్టాక్ పాయింట్‌లో బుధవారం మంటలు చెలరేగాయి. అక్కడ నిల్వ ఉంచిన భారీ పైపులు ఒక్కసారిగా మంటలకు ఆహుతయ్యాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో ఆ ప్రాంతం మొత్తం పొగతో కమ్ముకుంది. పెద్ద ఎత్తున పొగలు ఎగసిపడటం గమనించిన స్థానికులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. భారీ మంటలు ఎగసిపడటంతో అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా చర్యలు చేపట్టారు. ౖ÷ర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పైపులు, ఇతర సామగ్రి ఉండటంతో మంటలు అదుపు చేయడం కొంత కష్టంగా మారినట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు అగ్నిప్రమాదం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. అయితే భారీగా నిల్వ ఉంచిన పైపులు కాలిపోవడంతో ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా వేస్తున్నారు. మంటలు ఎలా చెలరేగాయన్నదానిపై అధికారులు విచారణ ప్రారంభించారు. షార్ట్ సర్క్యూట్ కారణమా లేక ఇతర కారణాల వల్లా అగ్నిప్రమాదం జరిగిందా అనే కోణంలో పరిశీలిస్తున్నారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలో వాహనాల రాకపోకలను తాత్కాలికంగా పోలీసులు నిలిపివేశారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చే వరకు అగ్నిమాపక సిబ్బంది అక్కడే మోహరించి చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో వెలగపూడి ప్రాంతంలో కొంతసేపు ఆందోళన వాతావరణం నెలకొంది.

# ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా కర్నూలు (జిజిహెచ్) లో భారీ అవగాహన ర్యాలీ

## కిడ్నీ ఆరోగ్యంపై ప్రజల్లో చైతన్యం పెంపు ముందస్తు పరీక్షలు, ఆరోగ్యకర జీవనశైలిపై వైద్యుల సూచనలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 11)**
ప్రపంచ కిడ్నీ దినోత్సవం (మార్చి 12) పురస్కరించుకుని ప్రజల్లో కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జిజిహెచ్) నెఫ్రాలజీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.
ఈ ర్యాలీ ఆసుపత్రి ప్రాంగణం నుంచి ప్రారంభమై రాజ్‌విహార్ సెంటర్ వరకు సాగింది. అనంతరం అక్కడి నుంచి తిరిగి ఆసుపత్రి వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీకి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు నేతృత్వం వహించారు. నెఫ్రాలజీ విభాగం వైద్యులు, వైద్య సిబ్బంది, డయాలసిస్ టెక్నీషియన్లు మరియు 200 మందికి పైగా నర్సింగ్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కిడ్నీ



వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అధునాతన చికిత్సలు మరియు డయాలసిస్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కిడ్నీ వ్యాధుల లక్షణాలను ముందుగానే గుర్తించి వైద్యులను సంప్రదించడం ద్వారా తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని సూచించారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో నెఫ్రాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ మరియు హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ డాక్టర్ సోమ అనంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ వెంకట పక్కి రెడ్డి, డాక్టర్ శ్రీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే వైద్య సిబ్బంది, డయాలసిస్ టెక్నీషియన్లు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణ



**చిప్పగిరి, మార్చి, 11,( రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక ఎంపీడీవో ఆఫీస్ నందు బుధవారం గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ఎంపీడీవో అల్లాబకస్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ ప్రోగ్రాం నిర్వహించారు, ఎంపిటివో మాట్లాడుతూ గ్రామస్తుల అవసరాలను గుర్తించి



అందుబాటులో ఉన్న నిధులు గ్రామానికి అభివృద్ధి చేయాలని గ్రామ సభల ద్వారా ప్రజల భాగ్యస్వామ్యంతో ఈ ప్రణాళికలు రూపొందించుకోవాలని ఇందులో మహిళలు యువత అభిప్రాయాలను ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడు పేదరికం లేని ఆరోగ్యకరమైన తగినంత నీరు పరిశుభ్రమైన గ్రామం తయారవుతుందని అందుకు గ్రామపంచాయతీ సంబంధించిన నిర్దిష్ట ప్రణాళికలు వేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, ఏవో శ్రీనివాసులు, సచివాలయ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, హాస్పిటల్ డబ్ల్యూహెచ్ఓ వెంకటేశ్వర్లు ,పంచాయతీ కార్యదర్శులు బాలన్న, సిసింద్రీ, ప్రమీల, నరేంద్ర, జై రామ్ నాయక్ ,వెలుగు ఆఫీస్ వివోలు, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఇంట్లో స్వచ్ఛ కార్యకర్త అవసరం: కమిషనర్ పి. విశ్వనాథ్

## విద్యార్థులను స్వచ్ఛతకు బ్రాండ్ అంబాసిడర్‌లుగా తీర్చిదిద్దాలి పాఠశాల, కళాశాలల నిర్వాహకులతో సమీక్ష సమావేశం








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 11)**
కర్నూలు నగరాన్ని 'స్వచ్ఛ నగరం'గా తీర్చిదిద్దాలంటే ప్రతి ఇంట్లో ఒక స్వచ్ఛ కార్యకర్త ఉండాలని, మార్పు విద్యార్థుల నుంచే ప్రారంభమవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ పేర్కొన్నారు.
స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నగరంలోని పాఠశాలలు, కళాశాలల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షన్ మార్గదర్శకాల అమలులో భాగంగా విద్యాసంస్థల నిర్వాహకులు మరియు విద్యార్థులు పోషించాల్సిన పాత్రను కమిషనర్ వివరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను స్వచ్ఛ సైన్యంగా తీర్చిదిద్దాలని సూచించారు. నగరానికి మెరుగైన ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యాసంస్థలో మరుగుదొడ్లు, డస్ట్‌బిన్‌లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, తడిపొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించడం, హోం కంపోస్టింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.
విద్యార్థులు, మెప్మా సిబ్బంది ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి నగరంలో స్వచ్ఛతపై చైతన్యం తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడి స్వచ్ఛత నియమాలను కచ్చితంగా పాటించే మన పౌరులు, ఇక్కడ మాత్రం నిర్లక్ష్యం చూపడం బాధాకరమని అన్నారు. ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే నగరాన్ని నిజమైన స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.

# ప్రతి రైతు గుర్తింపు సంఖ్యను తీసుకోవాలి






**చిప్పగిరి, మార్చి, 11,( రిపబ్లిక్ న్యూస్)** ప్రతి రైతు గుర్తింపు సంఖ్యను తీసుకోవాలని డీఈవో వరలక్ష్మి బుధవారం తెలిపారు, చిప్పిగిరి మండలం ఏరూరు ఆర్ ఎస్ కే ను అకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది, ఆర్ఎస్కే ఇన్చార్జ్ ప్రసాదు ను రైతులు వివరాలు అడిగి తెలుసుకున్నారు, శనగ విక్రయ కేంద్రం ను సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతుల వివరాలను ప్రతి ఆర్ ఎస్కే లో ప్రదర్శించడం రైతుల వారి వివరాలు పంట వివరాలు సరైనవో కావో గుర్తించాలని తప్పుగా నమోదైన వివరాలను గ్రీవెన్స్ ద్వారా సరి చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేనాపతి, గ్రామ రైతులు, నా బోర్డ్ అధికారి సుబ్బారెడ్డి, కెవికె సైంటిస్ట్ రాఘవేంద్ర ,ఏ డి ఏ చెంగల్ రాయుడు, వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్, భూమి పుత్ర గోవిందు, ఉరుకుంద, తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 6వ తరగతి, ఇంటర్ ఫస్టియర్ లో చేరుటకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోండి:-ఎం.రాజ్యలక్ష్మి (ప్రిన్సిపాల్)

**పాములపాడు మార్చి 11 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 2026 నుండి 27 విద్య సంవత్సరానికి గాను 6 వ ఆరవ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి గ్రూపులో చేరుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ యం.రాజ్యలక్ష్మి తెలియజేశారు. ఈనెల 12వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. విద్యార్థులు ఆన్లైన్లో https: // apkgbv.apcfss.in లో దరఖాస్తు చేసుకున్న తర్వాత ఆన్లైన్ జిరాక్స్ పేపర్ లు పాములపాడులోని, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో అందజేయాలని తెలిపారు. ఆరవ తరగతిలో 40– సీట్లు మరియు ఇంటర్ మొదటి సంవత్సరం (ఎంపిసి)లో 40– సీట్లు ఉన్నాయని తెలిపారు. మధ్యలో బడి మానేసిన పిల్లలు, తల్లిదండ్రులు లేని పిల్లలు మరియు తల్లి గాని తండ్రి గాని లేని విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత కల్పించబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని పాములపాడు కేజీబీవీ కళాశాల ప్రిన్సిపాల్ యం.రాజ్యలక్ష్మి తెలియజేశారు.



# బాల్య వివాహాలు, సైబర్ మోసాలపై అప్రమత్తం కావాలి

## మహిళల భద్రతపై గ్రామాలు, పాఠశాలల్లో పోలీసుల అవగాహన కార్యక్రమాలు








**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 11)**
కర్నూలు జిల్లాలో బాల్య వివాహాలు, సైబర్ మోసాలు మరియు మహిళల భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామాలు, పాఠశాలలు మరియు సమావేశాల ద్వారా నిరంతరం కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జిల్లా పోలీసు అధికారులకు సూచించారు.ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీసు అధికారులు గ్రామాలు, పాఠశాలలను సందర్శిస్తూ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ర్యాలీలు, గ్రామ సభలు మరియు సమావేశాల ద్వారా ప్రజలకు, విద్యార్థులకు వివిధ అంశాలపై వివరాలు అందిస్తున్నారు.ఈ కార్యక్రమాల్లో పోలీస్ సేవలపై అవగాహన, (ఐవిఆర్ఎస్) కాల్స్ ప్రాముఖ్యత, విద్యార్థినులకు మహిళల భద్రత, సైబర్ మోసాల నుండి ఎలా జాగ్రత్తపడాలి, రోడ్డు భద్రత నియమాలు వంటి అంశాలపై వివరించారు.
అదే విధంగా శక్తి యాప్, డయల్ 112, చైల్డ్ లైన్ 1098, సైబర్ హెల్ప్ లైన్ 1930 వంటి టోల్ ఫ్రీ నంబర్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు.
ఈవ్ టీజింగ్, డ్రగ్స్ దుష్ప్రభావాలు, బాల్య వివాహాల నిరోధ చట్టం, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు మరియు మహిళలపై జరిగే నేరాలపై కూడా విద్యార్థులకు వివరణ ఇచ్చారు.జిల్లా పోలీసు కార్యాలయం ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

# గ్యాస్ సిలిండర్ల కొరత పేరిట సైబర్ మోసాలు - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### నకిలీ లింకులు, ఫోన్ కాల్స్, ఆఫర్లతో మోసాలకు యత్నం

### అధికారిక యాప్‌ల ద్వారానే బుకింగ్ చేయాలని సూచించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 11)**
ప్రస్తుతం నెలకొన్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరతను ఆసరాగా చేసుకుని కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసే అవకాశాలు ఉన్నాయని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోతుందని భయపెట్టి వెంటనే బుకింగ్ చేయాలని, ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయని చెప్పుతూ నకిలీ సందేశాలు పంపించి సైబర్ మోసాలకు పాల్పడే ప్రమాదం ఉందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.సోషల్ మీడియా, ఫోన్ కాల్స్, మెసేజ్‌లు లేదా నకిలీ లింక్‌ల ద్వారా గ్యాస్ సబ్సిడీ, గ్యాస్ బుకింగ్ ప్రత్యేక డిస్కౌంట్ పేర్లతో ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఇలాంటి సందేశాలు వచ్చినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



ప్రజలు గ్యాస్ సిలిండర్ బుకింగ్ కోసం అధికారిక గ్యాస్ ఏజెన్సీ యాప్‌లు లేదా అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే ఉపయోగించాలని ఎస్పీ సూచించారు. తెలియని వ్యక్తులు పంపే లింక్‌లపై క్లిక్ చేయకూడదని, ఫోన్ ద్వారా అడిగినా ఓటిపి, బ్యాంక్ వివరాలు, యూపీఐ పిన్ వంటి గోప్యమైన సమాచారాన్ని ఎవరికీ వెల్లడించకూడదని తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే నకిలీ ఆఫర్లు, తప్పుడు ప్రచారాలను నమ్మకూడదని హెచ్చరించారు.ఎవరైనా సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# నారాయణ స్కూల్ నిర్లక్ష్యంతో 9వ తరగతి విద్యార్థి ప్రాణాపాయ స్థితి

## దాడిలో తీవ్ర గాయాలు ఒక బీజం తొలగింపు - బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘాల ఆందోళన

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 11)**
కర్నూలు లో నారాయణ స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా 9వ తరగతి విద్యార్థి ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఘటనపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. బాధ్యులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ (ఐసా) (పిడిఎస్యు ) (ఏఐఎస్ఎఫ్), (ఎస్ఎఫ్ఐ), (వైఎస్ఆర్ ఎస్యు ) (ఆర్పిఎస్ఎఫ్), బీసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్కూల్ ముందు ఆందోళన నిర్వహించారు.
ఈ సందర్భంగా (ఏఐఎస్ఏ) రాష్ట్ర కార్యదర్శి నాగార్జున, (పి డిఎస్యు) రాష్ట్ర నాయకుడు రమణకుమార్, (వైఎస్ఆర్ఎస్యు) రాష్ట్ర కార్యదర్శి కటారి కొండ సాయి, (ఎస్ఎఫ్ఐ)జిల్లా అధ్యక్షుడు సాయి, (ఏఐఎస్ఎఫ్) నగర అధ్యక్షుడు అశోక్, నగర కార్యదర్శి అభి,




(ఆర్పిఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడు నాగరాజు, బీసీ సంఘం నాయకులు రంగన్న, గిరీష్ మాట్లాడుతూ తల్లిదండ్రుల నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.డోన్ మండలానికి చెందిన 9వ తరగతి విద్యార్థి రామ్ చరణ్ తేజ్ ఉల్చాల రోడ్డులో ఉన్న నారాయణ స్కూల్‌లో మూడు రోజుల క్రితం విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనలో అతని బీజాలపై తీవ్రంగా దాడి జరగడంతో పరిస్థితి విషమించి ఒక బీజాన్ని పూర్తిగా తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని నాయకులు తెలిపారు.
దాడి జరిగిన వెంటనే విద్యార్థిని ఆసుపత్రికి తరలించకుండా స్కూల్ యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యం వహించడంతో అతని పరిస్థితి మరింత విషమించిందని వారు ఆరోపించారు. బాధ్యతారహితంగా వ్యవహరించిన స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని, హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపల్, ఏజీఎం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా బాధిత విద్యార్థికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. పర్మిషన్ లేకుండా స్కూల్ ప్రాంగణంలోనే బాలురు, బాలికల హాస్టళ్లను ఒకే ప్రాంగణంలో నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ, దీనిపై విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి హాస్టల్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రామ్, వీరేష్, సునీల్, కిరణ్, రాజా, సూర్య, వాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
గురువారం 12 మార్చి 2026

# టౌన్ ప్లానింగ్ పై ఏసీబీ పంజా

**అనంతపురం క్రైమ్, మార్చి 11, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం మున్సిపల్ విభాగంలో వరుసగా రెండవ రోజు ఏసీబీ అధికారులు దాడులు కొనసాగిస్తున్నారు. బుధవారం ఉదయం టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి బిల్డింగ్ ను ఏసీబీ బృందం పరిశీలించింది. అనుమతుల మేరకు బిల్డింగ్ లు ఉన్నాయా, అనధికారికంగా ఉన్నాయా అని అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఏసీబీతో పాటు టౌన్ ప్లానింగ్, హౌసింగ్ డిఇ, ఆర్ అండ్ బి అధికారులు నగరంలో నాలుగు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రత్యేకించి కొలతలలో అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తూ.. ప్రవేట్ వ్యక్తుల ద్వారా వసూళ్లు చేస్తున్నారనే ఫిర్యాదులు అందడంతో వాటి మేరకు టౌన్ ప్లాన్ గా అధికారులను వెంటబెట్టుకొని నూతన భవనాల నిర్మాణాన్ని ఏసీబీ ప్రసాద్ రెడ్డి పరిశీలించారు.

**సెల్లార్ సముదాయం కొలతలు నిర్వహణ**
అనంతపురం సప్తగిరి సర్కిల్ లో నితిన్ కాంప్లెక్స్ వద్ద



ఉన్న మలబార్ గోల్డ్ షాపింగ్ కాంప్లెక్స్ లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. సెల్లార్ లోని సముదాయాన్ని పరిశీలించి కొలతలు తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా భవనాల నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో బుధవారం నగర కార్పొరేషన్ లో తనిఖీలు నిర్వహించిన విషయం ఇదితమే. అందులో భాగంగా బుధవారం నితిన్ కాంప్లెక్స్ పక్కన ఉన్న మలబార్ గోల్డ్ షాపింగ్ కాంప్లెక్స్ లో ఏసీబీ తనిఖీలు నిర్వహించారు.

**అప్రూవల్ ప్రకారం బిల్డింగ్ కన్స్ట్రక్షన్ ఉందా**

ఈ సందర్భంగా ఏసీబీ డిఎస్పీ ప్రసాద్రెడ్డి మాట్లాడుతూ నగరపాలక సంస్థ కార్యాలయ పరిధిలో మొత్తం 11 అపార్ట్మెంట్లలో కమర్షియల్ కాంప్లెక్స్ లు8, రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లు 2, ఒక ఆసుపత్రిలో అతిక్రమణలో ఉన్నట్లు గుర్తించమన్నారు. ఆర్ అండ్ బి ఇంజనీర్, పంచాయతీ ఇంజనీర్ నాలుగు టీములుగా ఏర్పడి ఫీల్డ్ లెవల్లో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. గుర్తించిన 20 అతిక్రమణలు ఉన్నాయా లేవా, అలాగే అప్రూవల్ ప్రకారం బిల్డింగ్ కన్స్ట్రక్షన్ ఉందా లేదా అని పరిశీలించామన్నారు.
ఈ కార్యక్రమంలో సీఐ అమీద్ ఖాన్, రమేష్,టౌన్ ప్లానింగ్ అధికారులు అంజలి, హౌసింగ్ కార్యాలయం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమన్నారాయణ, హౌసింగ్ కార్యాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ రమేష్, టౌన్ ప్లానింగ్ ప్లానింగ్ సెక్రెటరీ అంజుమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరోజే 4,124 మంది రైతుల భూ సమస్యలకు పరిష్కారం

**ఆదోని డివిజన్‌లో స్పెషల్ డ్రైవ్ ఇనాం భూములను పట్టా భూములుగా మార్చేందుకు 3,998 కేసులకు ఉత్తర్వులు**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 11)**
ఆదోని డివిజన్‌లో నిర్వహించిన ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ ద్వారా ఒక్కరోజే 4,124 మంది రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభించినట్లు ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్ తెలిపారు.
రెవెన్యూ క్లినిక్‌లు మరియు ప్రత్యేక క్యాంపుల ద్వారా రైతుల నుంచి వచ్చిన వినతులు, అలాగే మీ సేవా ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో బుధవారం (11.03.2026) ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో డివిజన్ రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో రైతులకు సంబంధించిన భూ రికార్డులను పరిశీలించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించారు. రీ-సర్వే అనంతరం ఎల్‌పీఎం కింద ఇనాం భూములుగా నమోదు చేయబడిన సుమారు 3,998 కేసులను పరిశీలించి వాటిని పట్టా భూములుగా మార్చేందుకు సబ్ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. రెవెన్యూ క్లినిక్‌లు, ప్రత్యేక క్యాంపుల ద్వారా రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించినట్లు చెప్పారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇనాం భూములు, చుక్కల భూములు, 22-ఎ (1) నిషేధిత జాబితాలో ఉన్న భూములు, వెబ్‌ల్యాండ్ లోపాలు వంటి సమస్యలపై సమగ్రంగా పరిశీలన చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నామని తెలిపారు. భూ రికార్డులు స్పష్టంగా ఉండడం వల్ల రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి సులభంగా అందుతుందని, భవిష్యత్‌లో వివాదాలు తలెత్తకుండా ఉండేందుకు ఈ డ్రైవ్ ఉపయోగపడిందన్నారు.

**స్పెషల్ డ్రైవ్ ఫలితాలు:**
ఇనాం భూములను పట్టా భూములుగా మార్చేందుకు పరిశీలన ఉత్తర్వులు: 3,998 కేసులు
చుక్కల భూముల సమస్యలు పరిష్కారం: 70 కేసులు
22-ఎ (1) నిషేధిత భూముల పరిశీలన, ఆమోదం: 56 కేసులుభవిష్యత్‌లో కూడా రైతుల భూ సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు నెలకు ఒకరోజు ఇలాంటి స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగిస్తామని సబ్ కలెక్టర్ తెలిపారు. రైతులు రెవెన్యూ క్లినిక్‌లు, ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని పెంపొందించేలా సేవలు అందించాలని ఆదేశించారు.

# జగన్నాథ గట్టు పైన టిటిడి ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలి

**న్యూ కర్నూలు జిల్లా అభివృద్ధి సంఘం డిమాండ్ -పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా మారే అవకాశం**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 11)**



కర్నూలు నగరంలోని జగన్నాథ గట్టు పై తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాలని న్యూ కర్నూలు జిల్లా అభివృద్ధి సంఘం అధ్యక్షులు డాక్టర్ తిరుపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ ప్రాంతం అపారమైన సాంస్కృతిక, విద్యా ప్రాముఖ్యత కలిగిన ప్రదేశమని ఆయన పేర్కొన్నారు.జగన్నాథ గట్టు విస్తారమైన ప్రశాంతమైన ప్రభుత్వ భూమిని కలిగి ఉండటంతో పాటు, ఈ పవిత్ర కొండ చాలా కాలంగా ఆధ్యాత్మిక కేంద్రంగా కొనసాగుతోందని ఆయన తెలిపారు. మహాశివరాత్రి మరియు ఇతర శుభ ఉత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు ఇక్కడికి తరలివస్తారని వివరించారు.ఈ ప్రదేశం యొక్క పవిత్రతతో పాటు స్థానిక ప్రజలలో ఉన్న గాఢమైన విశ్వాసాన్ని దృష్టిలో ఉంచుకొని, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జగన్నాథ గట్టు వద్ద శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఏర్పాటు చేయాలని కర్నూలు ప్రజలలో సమిష్టి కోరిక ఉందని ఆయన చెప్పారు.అక్కడ టిటిడి ఆలయం నిర్మాణం జరిగితే భక్తుల ఆధ్యాత్మిక ఆకాంక్షలు నెరవేరడమే కాకుండా, జగన్నాథ గట్టు రాష్ట్రంలో ప్రముఖ తీర్థయాత్ర కేంద్రంగా, సాంస్కృతిక మైలురాయిగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని డాక్టర్ తిరుపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# పొదుపుభవనంలోగ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై 1రోజు శిక్షణ కార్యక్రమం

**మండల పరిషత్అధికారి ఎంపీడీవోయం నాగ అనసూయ**

**ఓర్వకల్లు ప్రతినిధి, ఫిబ్రవరి 11,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**




ఓర్వకల్ మండల కేంద్రంలో బుధవారం రోజున,2026-2027 ఆర్థిక సంవత్సరంలో 15 ఆర్థిక సంఘము మరియు గ్రామపంచాయతీ సాధారణ నిధుల కింద గ్రామపంచాయతీలకు ప్రభుత్వం విడుదల చేసే నిధులతో అభివృద్ధి పనులు చేపట్టుటకుగాను కార్యాచరణ ప్రణాళిక తయారు చేయు నిమిత్తము ఈరోజు పొదుపు భవనం ఓర్వకలు యందు జడ్పిటిసి సభ్యులు మండల అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు, స్వయం సహాయక సంఘ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు మరియు డిజిటల్ సహాయకులతో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో వివిధ శాఖల పరిధిలో ప్రభుత్వము విడుదల చేయు నిధులతో సంయుక్తంగా గ్రామపంచాయతీలో శాశ్వత ప్రాతిపదికన నిలిచిపోయే అభివృద్ధి పనులు ఎంపిక ఆవశ్యకత గురించి యం నాగ అనసూయ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు మరియు మాస్టర్ ట్రైనర్లు కృష్ణమూర్తి గోపాలు శిక్షణ కార్యక్రమం హాజరైన వారందరికీ అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు రంగనాథ్ గౌడ్, వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, గ్రామపంచాయతీ సర్పంచ్ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ నాయకులు పాల్గొనడం జరిగినది

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్జెడి

**బండి ఆత్మకూరు, మార్చి 11,(రిపబ్లిక్ న్యూస్ ):-** స్థానిక జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని ఇంటర్మీడియట్ బోర్డ్ కడప (ఆర్జెడి) రీజనల్ జాయింట్ డైరెక్టర్ సి.సురేష్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన వెంట నంద్యాల జిల్లా డిఐఈఓ బి.శంకర్ నాయక్ ఉన్నారు. బుధవారం ఆయన బండి ఆత్మకూరులోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి విద్యార్థులు పరీక్షలు రాసే విధానాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన వసతి సదుపాయాలను ఆయన పరిశీలించారు. పరీక్షలు పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.కాగా ద్వితీయ సంవత్సరం జనరల్ కామర్స్ పేపర్ టు పరీక్ష నిర్వహించగా 83 మంది విద్యార్థులకు గాను 82 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకటనారాయణ తెలిపారు.

# కార్యకర్తపై కక్షగట్టి రాయల్ మధు దాడి

**కార్యకర్తతో కాళ్లు పట్టించుకున్న రాయల్ మధు**

**విష ద్రావకం తాగి కార్యకర్త ఆత్మహత్యాయత్నం**

**నీ ఎన్నికల ఖర్చు ఎంత**

**చందాలు వసూలు చేసి ఇస్తాం**

**రాష్ట్ర అధ్యక్షుడు కే యం షకిల్ షఫీ హెచ్చరిక**

**ఎమ్మెల్యే రాజీనామా చేసి ప్రజల్లోకి రావాలని హితవు**






**రిపబ్లిక్ క్రైమ్, మార్చి 11, అనంతపురం**
అనంతపురం నగరంలో టిడిపి కార్యకర్తల్లో వర్గ పోరు తారాస్థాయికి చేరింది. దీంతో రాయల్ మధు అదే పార్టీకి చెందిన కార్యకర్తపై దాడి చేసి, కాళ్లు పట్టించుకున్న సంఘటన అనంతపురం జిల్లాలో కలకలం రేగింది. దీంతో కార్యకర్త అవమానానికి గురై విష ద్రావకం సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నగరంలో టిడిపి గుండాల అరాచకాలు రోజురోజుకి మితిమీరుతున్నాయి. బెదిరించడం, వసూలు చేయడం, స్థలాలను కబ్జా చేయడం
వంటి వాటితోనే ఆగకుండా ముస్లిం మైనార్టీలపై అధిక సంఖ్యలో దాడులకు తెగబడుతున్నారు. ఈ తంతు కూటమి ప్రభుత్వం ఆధీనంలోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటివరకు జరుగుతూనే ఉంది. దౌర్జన్యాలకు దాడులకు పాల్పడుతున్న వారిపై ఎవరు ఎన్ని ఫిర్యాదులు చేసినా
సమస్యలు తీరడం లేదు. దీంతో చెలరేగిన టిడిపి నాయకులు కొంతమంది అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు తలనొప్పిగా మారారు. దీంతో ఏం చేయాలో దిక్కు తోచని పరిస్థితిలో ఎమ్మెల్యే ఉన్నాడు. సమస్యలు సర్దుకుంటే పంచాయతీ ఎలక్షన్లకు సుముఖంగా ఉంటుందనేది నగరంలో అనేక చోట్ల సుదీర్ఘంగా చర్చించుకుంటున్నారు.

**పార్టీ నేతలే కార్యకర్తలపై దాడులు చేస్తే ఎవరికి చెప్పాలి**

పార్టీ నేతలే పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తే ఎవరికి చెప్పుకోలేని స్థితిలో కార్యకర్తల కుటుంబాలు నగరంలో ఉన్నాయి. చాప కింద నీరులా పార్టీ నేతలే కార్యకర్తలపై దాడులు చేస్తే ఎమ్మెల్యే దగ్గుపాటికి కలంకనం కాదా.. పార్టీలో ఏదైనా విభేదాలు జరిగితే వాటిని కూర్చుని చర్చించుకుని తారా స్థాయికి చేరకుండా కట్టడి చేయాల్సిన పార్టీ పెద్దలు మౌనం పాటిస్తే కార్యకర్తల పరిస్థితి ఏంటి అనేది కార్యకర్తల కుటుంబాల్లో ఆందోళన నెలకొంది.
ఒక్కో సంఘటన ఎమ్మెల్యే దగ్గుపాటికి తలనొప్పిగా మారింది. దీంతో అంతర్గత విభేదాలతో ఎప్పుడు ఎక్కడ ఏ సంఘటన జరుగుతుందో అంతుచిక్కని ప్రశ్నగా ఎమ్మెల్యే దగ్గుపాటికి మారింది. పార్టీ నేతలను పార్టీ కార్యకర్తలను కూర్చోబెట్టి సమస్య సరిదిద్దితే... పార్టీ కార్యకలాపాలకు ఇబ్బందులు ఉండవు. లేకపోతే జరిగే సంఘటనలకు ఎమ్మెల్యే దగ్గుపాటికి సమస్యాత్మకంగా మారే పపరిస్థితి నెలకొననంది.

**ఆత్మహత్యకు ప్రేరేపించిన రాయల్ మధు**

నగరంలో రంజాన్ సందర్భంగా ఆజాద్ నగర్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన విషయంలో గొడవ జరిగింది. ఇఫ్తార్ విందును నా కనుసన్నల్లోనే జరగాలని ఎమ్మెల్యే అనుచరుడు రాయల్ మధు దౌర్జన్యం చేశాడు. అంతటితో ఆగకుండా ఈ ఆజాద్ నగర్ పరిధిలో నా అనుమతి లేనిదే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయకూడదని రాయల్ మధు హుకుం జారీ చేశాడు. నూర్ మొహమ్మద్ ను ఆత్మహత్యకు ప్రేరేపించడం జరిగింది. దీంతో ఆగకుండా టిడిపి కార్యకర్త నూర్ మహమ్మద్ పై దాడి చేసి రాయల్ మధు తన కాళ్లు పట్టించుకున్నాడు. ఈ అవమానం భరించలేక నూర్ మహమ్మద్ విష ద్రావకం తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. హుటాహుటిన ఆయన్ని మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఇంట్లో ఒకసారి,రామ్ నగర్ లో ఒకసారి విషద్రావకం సేవించి ఆత్మహత్యాయత్నం చేశాడని విశ్వసనీయ సమాచారం. అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందజేస్తున్నారు.

**ఓట్లు వేసి గెలిపించినందుకు మైనార్టీలపై దాడులు**

ఈ సందర్భంగా ముతవల్లిల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే యం షకిల్ షఫీ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలపై దౌర్జన్యాలు చేస్తుంటే నాయకుడిగా కార్యకర్తగా వెనకేసుకొచ్చామని, పక్కన ఉన్నవారు తప్పు చేస్తే చెడ్డ పేరు వస్తుందని ఎమ్మెల్యేను కాపాడుకుంటూ వచ్చామన్నారు. ఒక్కో సంఘటన ఒక్కోసారి జరుగుతుంటే పార్టీలో నాయకుడుగా ఉండి కూడా అనంతపురంలో తలెత్తుకుని తిరగలేక పోతున్నానన్నారు. తెలుగుదేశం పార్టీకి మైనార్టీలు ఓట్లు వేసి గెలిపించినందుకు వాటి పరిహారంగా ఈరోజు మైనార్టీలపై దాడులు చేస్తుంటే పునరాలోచించుకోవాల్సి ఉందని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇలాంటి చెంచాగాళ్లను పక్కన పెట్టుకొని, డబ్బున్న వాళ్ళను, ల్యాండ్ గ్రాబింగ్, సాండ్ మాఫియా ఇలా మొత్తం మాఫియానే ఎమ్మెల్యే వెంట పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే దగ్గుబాటి పద్ధతి మార్చుకోవాలన్నారు. ఎన్నికల ఖర్చు ఎంత అయిందో చెప్పండి ఇంటింటికి చందాలు వసూలు చేసి మీకు తిరిగి ఇస్తామంటూ హెచ్చరించారు. ఎమ్మెల్యేగా రాజీనామా చేయండి. చేసి ప్రజల్లోకి రావాలన్నారు. మైనార్టీ నాయకుడు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే వస్తారని చెప్పిన తరువాత వార్డు కార్పొరేటర్ రాయల్ మధు మైనార్టీ ఇంటికి వెళ్లకూడదని చెప్పి టార్చర్ పెట్టాడన్నారు. ఇది నా వార్డు నా సామ్రాజ్యమని నూర్ మహమ్మద్ తో కాళ్లు పట్టించుకున్నారని మండిపడ్డారు. ఇంటిదగ్గర కాళ్లు పట్టించుకోవడాన్ని మహమ్మద్ అవమానంగా భావించి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. ఆ బాధిత కుటుంబానికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. చీడపురుగుల ఎమ్మెల్యే వెంట ఉన్నారని అయితే విద్యావేత్తలను పరిశ్రమకు వేత్తలను వెంటబెట్టుకుని తిరగాలన్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి రౌడీ మూకలను వెంటబెట్టుకుని తిరుగుతున్నారని వారం లోపల ఎమ్మెల్యే క్షమాపణ చెప్పి, మివాళ్ళతో క్షమాపణలు చెప్పించకుంటే మీయొక్క ఇఫ్తార్ విందును బహిష్కరిస్తామన్నారు. నగరంలో ఈరోజు నుంచి ఎమ్మెల్యే ఏ మసీదుకు ఇఫ్తార్ విందుకు వెళ్లకూడదని హెచ్చరించారు. ఒకవేళ ఎమ్మెల్యే ఇఫ్తార్ విందుకు వెళ్లినట్లయితే ఆ మసీదును ముతవల్లి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా బ్లాక్ లిస్టులో పెడతామన్నారు. అయినా కూడా ముతవల్లి ఇంటిని ముట్టడిస్తామన్నారు. మైనార్టీ ఇఫ్తార్ విందుని తిరస్కరించావు కాబట్టి నగరంలో ఎమ్మెల్యే వచ్చిన ఏ ఇఫ్తార్ విందు కూడా జరగకూడదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి క్షమాపణ చెప్పాలి. మీ వాళ్లు కూడా మైనార్టీ వ్యక్తి యొక్క కాళ్లు పట్టుకునేదాకా ఈ సమస్యని ఉధృతం చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ చొరవచూపి రాయల్ మధు లాంటి వారెందరో నగరంలో ఉన్నారని అలాంటి వారిపై చొరవ చూపి చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీని కోరారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888



# గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కడపులో గడ్డను బిడ్డ అని చెబుతూ 9 నెలలుగా ప్రభుత్వ డాక్టర్లు వైద్యం చేశారు

## కూటమి ప్రభుత్వ పాలనలో జరుగుతున్న నిర్లక్ష్యం




**గుడివాడ ప్రతినిధి, మార్చి 11,(ప్రజా పబ్లిక్ న్యూస్)** గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం వలన ఒక నిండు ప్రాణానికి ప్రమాదం కలిగేలా ఒక మహిళకు గర్భవతి అని చెప్పి9నెలలు నిండుతున్నా.. బిడ్డలో కదలికలు లేవంటూ వైద్యులకు చెప్పిన మహిళ. కానీ.. చిరాకు పడుతూ మహిళపై వైద్యులు ఆగ్రహం, కడుపుతీపితో 9 నెలలు వైద్యులు ఇచ్చిన మందులు వేసుకున్న మహిళ. అంగన్వాడీలోనూ టీకాలు ఆఖరికి ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి స్కానింగ్ చేయించుకోగా..బిడ్డ లేదు పెరిగింది గడ్డ అని తేల్చిన ప్రవేట్ వైద్యులు .స్కానింగ్ రిపోర్టు తీసుకెళ్లి గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల్ని ప్రశ్నించగా. పొంతనలేని సమాధానాలు ప్రభుత్వ వైద్యులు పేద ప్రజలకు అందిస్తున్న నాణ్యమైన వైద్యం కాదు .చెత్త వైద్యం అందిస్తున్నారంటూ స్థానికులు ఆగ్రహం ఇది గుడివాడ ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్లక్ష్యం కూటమి ప్రభుత్వంలో డాక్టర్ల నిర్లక్ష్యం వలన ఇలా జరుగుతుంది దీనిపై ఇప్పటికైనా ఉన్నత అధికారులు హాస్పిటల్ డాక్టర్లపై హాస్పిటల్ సూపర్ రెంటు వారిపై తక్షణమే చర్యలు కోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరడం జరిగింది, ఇలాంటి సమస్య మరొకరు జరగకుండా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు తెలపడం జరిగింది

# అహుడా చైర్మన్ టీసీ వరుణ్ జన్మదిన వేడుకలు




**గుత్తి మార్చి 11( రిపబ్లిక్ న్యూస్)**
జనసేనాని, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ సేవ స్ఫూర్తితో జనహృదయనేత, అనంత జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్ జన్మదినం సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో జనసేన శ్రేణుల సమక్షంలో గుత్తి పట్టణం ౼జ బస్టాండ్ నందు ఉదయం పేదలకు అల్పాహారం పంపిణీ మరియు చెరువు కట్ట శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయం నందు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాసగిరి మణికంఠ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ ఎదుగుదలకు శక్తి వంచన లేకుండా కృషి చేసినటువంటి వ్యక్తి, సేవాతత్పరుడు టీసీ వరుణ జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల సేవా కార్యక్రమాలు జనసేన శ్రేణులు చేస్తున్నారని, ఆ భగవంతుడి దయతో వరుణ్ భవిష్యత్తులో అత్యున్నత ఉన్నత పదవులు అవరోదించాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గుత్తి మండల, పట్టణ అధ్యక్షులు పోతురాజుల చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ పట్టణ ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు వెంకటపతి నాయుడు మండల ప్రధాన కార్యదర్శిలు గోరంట్ల నాగయ్య, మిద్దె ఓబులేష్ మండల ప్రధాన కార్యదర్శి చంద్ర, వెంకటేష్, జింక హేమంత్, మురళి నాయక్, ధనంజయ, హసేన్ భాష, గోపాల్, నాగరాజు, జయరాజ్, రవికుమార్, ధోని ముక్కల విజయ్ కుమార్, హాజీ, బాషా తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు




**గుత్తి మార్చి 11 (రిపబ్లిక్ న్యూస్ )**గుత్తి చెట్నేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేశాయి నాగరాజ్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం మహిళా దినోత్సవ విశిష్టత మహిళాభివృద్ధి మహిళా సాధికారిక అభివృద్ధి మహిళలు విద్యారంగంలో ముందుకు రావడానికి ప్రధాన కారకులైన సావిత్రిబాయి పూలే కృషి మొదల విషయాలను వక్తలు ఈ సందర్భంగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్ పద్మజ రాజకుమారి రమాదేవి మేడం ఇందిరా మరియు వారితో పాటు పాఠశాల పనిచేస్తున్న ఎం డి ఎం ఏజెన్సీ సిలార్బి, కేశమ్మ, లక్ష్మి, రాణి, ఆయా లక్ష్మి మొదల గు మహిళలందరినీ సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయరాజు అశ్వర్థ రెడ్డి కృష్ణమూర్తి వెంకటరమణగారు, చాంద్ భాషా , మాదన్న . హాజరైనారు

# కావూరి మృతికి 'అనంత' సంతాపం

**అనంతపురం క్రైమ్, మార్చి 11,(రిపబ్లిక్ న్యూస్):**
మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు మృతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. ఐదు సార్లు ఎంపీగా పని చేసిన కావూరి సాంబశివరావు.. యూపీఏ హయాంలో కేంద్ర మంత్రిగా కూడా ఉన్నారని గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తాను అనంతపురం ఎంపీగా ఉన్నానని, కావూరితో తనకు ప్రత్యేక అనుబంధం ఉండేదని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తన పదవికి రాజీనామా చేశారని, ఆ తర్వాత క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నారని తెలిపారు. కావూరి మరణంతో ఏపీ రాజకీయాల్లో ఒక అనుభవజ్ఞుడైన నాయకుడిని కోల్పోయామని తెలిపారు. కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో ప్రభుత్వ రంగ సంస్థలు, ఆటో మొబైల్, పరిశ్రమల అభివృద్ధికి కావూరి కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన మరణం బాధాకరమని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



మృతి చెందిన కావూరి సాంబశివరావు (ఫైల్ ఫోటో)

# కేబుల్ వైర్‌తో విద్యార్థులపై దాడిచేసిన హెచ్ఓడిని వెంటనే అరెస్టు చేయాలి

## ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకుల డిమాండ్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి రిపబ్లిక్ న్యూస్ మార్చి 11**
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం రత్నపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో విద్యార్థులను చితకబాదిన హెచ్ఓడిపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ ఘటనను నిరసిస్తూ బుధవారం కళాశాల ముందు విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి సతీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ... కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న సుమారు 15 మంది విద్యార్థులపై హెచ్ఓడి కేబుల్ వైర్‌తో విచక్షణ రహితంగా దాడి చేయడం దారుణమని ఖండించారు. విద్యార్థులను క్రమశిక్షణ



పేరుతో శారీరకంగా హింసించడం అనేది పూర్తిగా తప్పని, ఇది విద్యార్థుల హక్కులకు విరుద్ధమని తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటివరకు సంబంధిత హెచ్ఓడిని పోలీసులు అదుపులోకి తీసుకోకపోవడం దురదృష్టకరమని, ప్రస్తుతం అతను పరారీలో ఉన్నట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు. వెంటనే అతన్ని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే కళాశాల యాజమాన్యం కూడా బాధ్యత వహించాలని డిమాండ్




చేశారు. విద్యార్థులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కేవిఎల్ఎన్ రెడ్డి కళాశాల విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, సిఐటియు మండల నాయకులు శేఖర్,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్రమాజీమంత్రి కావూరి మృతి

## అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణం -కావూరి మృతిపై చంద్రబాబు తదితరుల సంతాపం

**హైదరాబాద్,మార్చి11( రిపబ్లిక్ న్యూస్)** తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు తనదైన ముద్ర వేసిన సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు (82) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. కావూరి సాంబశివరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నేతల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఎంపిగా, కేంద్రమంత్రిగా పనిచేశారు. మన్మోమన్ కేబినేట్‌లో మంత్రిగా పనిచేశారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కావూరి మరణం రాజకీయ రంగానికి తీరని లోటుగా పలువురు నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు నేతలు కావూరి సాంబశివరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కావూరి సాంబశివరావు మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు
నాయుడు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి అత్యంత బాధాకరమని తెలిపారు. మచిలీపట్నం, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రిగా పనిచేసిన కావూరి సాంబశివరావు మరణం తీరని లోటని పేర్కొన్నారు. రాజకీయ, వ్యాపార రంగంలో కావూరిది ప్రత్యేక ముద్ర అని కొనియాడారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. కావూరి సాంబశివరావు మృతి పట్ల కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. మాజీ కేంద్రమంత్రి, బీజేపీ నేత కావూరి సాంబశివరావు



అనారోగ్యంతో కన్నుమూశారని తెలిసి విచారం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఐదుసార్లు ఎంపీగా, కేంద్రమంత్రిగా వారు ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. రాజకీయంలో వారికున్న సుదీర్ఘ అనుభవంతో.. ప్రజాసమస్యలపై పార్లమెంటు లోపలా, బయటా తన గళాన్ని వినిపించారని ప్రశంసించారు.

# అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

## 300 బిలియన్ డాలర్లతో భారీ ప్రాజెక్ట్

## రిలయన్స్‌తో అమెరికా ప్రభుత్వం ఒప్పందం

## సోషల్ మీడియా ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్



**వాషింగ్టన్,మార్చి11( రిపబ్లిక్ న్యూస్)**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 300 బిలియన్ డాలర్ల చమురు శుద్ధి కర్మాగార ప్రాజెక్టును టెక్సాస్‌లో ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో భారతదేశ రిలయన్స్ ఇండస్ట్రీ భాగస్వామి క ఆవడం విశేషం. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఈ ప్రాజెక్టును అమెరికా చరిత్రలో అతిపెద్ద ఒప్పందం గా పేర్కొన్నారు. ఇది అమెరికన్ కార్మికులు, ఇంధన వృద్ధి, దక్షిణ టెక్సాస్ ప్రజలకు భారీ విజయం అని అభివర్ణించారు. ట్రంప్ ప్రకటన ప్రకారం.. ఈ ప్రాజెక్టు దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయడానికి, పారిశ్రామిక పెట్టుబడులను విస్తరించడానికి ఓ ముఖ్యమైన దశగా ఉంటుంది. బ్రౌన్స్‌విల్లే నౌకాశ్రయంలో ఉనికిలో ఉండే అమెరికా ఫస్ట్ రిఫైనింగ్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తుంది. ట్రంప్ ఈ ప్రాజెక్టును ఆర్థిక, వ్యూహాత్మక మైలురాయిగా పేర్కొన్నారు. అయితే, పెట్టుబడి నిర్మాణం, ఖర్చులు లేదా ఆర్థిక వివరాలపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. గత 50 ఏళ్లలో అమెరికా గడ్డపై నిర్మించతలపెట్టిన మొట్టమొదటి రిఫైనరీ ఇదే కావడం విశేషం. ఈ మెగా ప్రాజెక్టులో భారతీయ దిగ్గజ సంస్థ 'రిలయన్స్' కీలక భాగస్వామిగా చేరడం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. సుమారు 300 బిలియన్ల డాలర్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా అమెరికా-భారత్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన మరియు అత్యాధునికమైన రిఫైరీగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ డీల్ కుదుర్చుకున్నందుకు రిలయన్స్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ భాగస్వామ్యం ఇరు దేశాలకు గెలుపు లాంటిదని అభివర్ణించారు. ఈ భారీ ప్రాజెక్టు కేవలం ఇంధన ఉత్పత్తికే పరిమితం కాకుండా, అమెరికా ఇంధన భద్రతను గణనీయంగా పెంచనుంది. దీని ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, టెక్సాస్ ప్రాంత ఆర్థిక పురోగతికి ఇది కీలకం కానుంది. పర్యావరణ హితంగా ఉండేలా గ్రీన్ టెక్నాలజీని ఉపయోగించి ఇంధనాన్ని శుద్ధి చేయడం దీని ప్రత్యేకత. గతంలో పెట్రోలియం రంగంలో రిలయన్స్‌కు ఉన్న అపారమైన అనుభవం, ముఖ్యంగా జామ్‌నగర్ వంటి అతిపెద్ద రిఫైనరీల నిర్వహణ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకునే ట్రంప్ యంత్రాంగం ఈ డీల్‌కు మొగ్గు చూపినట్లు కనిపిస్తోంది. ఈ ఒప్పందం వల్ల అమెరికా చమురు దిగుమతుల పై ఆధారపడటం తగ్గి, అంతర్జాతీయ మార్కెట్లో తన పట్టును మరింత బిగించే అవకాశం ఉంది. ఇది అమెరికాలో ఇంధన ఉత్పత్తిని పెంచి, బిలియన్ డాలర్ల ఆర్థిక ప్రభావాన్ని తీసుకువస్తుంది. ప్రపంచంలోనే అత్యంత శుభ్రమైన శుద్ధి కర్మాగారంగా ఇది నిలుస్తుంది' అని ట్రంప్ పోస్టులో పేర్కొన్నారు. ఇప్పటికే 2024లో డల్లాస్ ప్రాంతానికి చెందిన స్టార్టప్ సంస్థ ఎలిమెంట్ ఫ్యూయల్స్ హోల్డింగ్స్ బ్రౌన్స్‌విల్లేలో దాదాపు 50 సంవత్సరాల తర్వాత పూర్తిగా కొత్త అమెరికన్ చమురు శుద్ధి కర్మాగారం నిర్మించేందుకు ప్రణాళికను తిరిగి ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే అమెరికా ఇంధన రంగంలో పెద్ద మార్పులు తీసుకురావడంతో పాటు భారత్-అమెరికా ఇంధన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అమెరికా ఆర్థిక సంస్థలపై దాడుల చేస్తాం

## అమెరికా యుద్ధంపై ఇరాన్ హెచ్చరిక



**టెహ్రాన్,మార్చి11( రిపబ్లిక్ న్యూస్)**
ఇరాన్- ఇజ్రాయెల్, అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమై 12వ రోజుకు చేరుకుంది. ఇదే సమయంలో యుద్ధాన్ని మరింత తీవ్రం చేసేందుకు సిద్ధమని ఇరాన్ ప్రకటించింది. ఇకపై అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన ఆర్థిక సంస్థలు, బ్యాంకులపై దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ మిలిటరీ సెంట్రల్ ఆపరేషనల్ కమాండ్ ఖాటమ్ అల్ అన్బియా ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఈ సంస్తలు, బ్యాంకులకు దూరంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. తాజాగా ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని ఒక కీలక బ్యాంకుపై ఇజ్రాయెల్ అర్ధరాత్రి దాడి చేసింది. ఈ ఘటనలో చాలా మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇకపై తాము కూడా ఇలాగే అమెరికా, ఇజ్రాయెల్‌లకు చెందిన ఆర్థిక సంస్థలు, బ్యాంకులపై దాడి చేస్తామని, అక్కడి ప్రజలు ఆ ప్రదేశాలకు దూరంగా ఉండాలని ఇరాన్ హెచ్చరించింది. ఇజ్రాయెల్ తమ బ్యాంకులపై దాడి చేయడం ద్వారా తాము కూడా అలాంటి సంస్థలపై దాడులు చేసేందుకు తగిన కారణాన్ని ఇచ్చిందని ఇరాన్ తెలిపింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ సహా గల్ఫ్ కంట్రీస్‌లోని అమెరికాకు చెందిన సంస్థలపై దాడులు చేసేందుకు ఇరాన్ సిద్ధమవుతోంది. ఈ దాడులకు సంబంధించి అమెరికన్ సంస్థల టా÷-గ్గ÷ట్ లిస్టును ఇరాన్ ప్రకటించింది.ఇందులో ప్రముఖ అమెరికన్ టెక్ కంపెనీలు, ఇన్‌ఫ్రా కంపెనీలున్నాయి. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, పాలంటిర్, నివిడియా, ఒరాకిల్ వంటి సంస్థలున్నాయి. ఈ సంస్థలు గల్ఫ్ కంట్రీస్‌లో, ఇజ్రాయెల్‌లలో పలు ఆఫీసుల నుంచి తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ప్రస్తుతానికి ఇరాన్, ఇజ్రాయెల్ ఒకరిపై ఒకరు చమురు సంస్థలు, ఆర్థిక కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేసుకుంటున్నాయి. యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి నుంచి చమురు రవాణా నిలిచిపోవడంతో ఇండియా, చైనా వంటి పలు ఆసియా దేశాలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.

# హాస్టళ్లపై గ్యాస్ సరఫరా ఎఫెక్ట్

## తగ్గిన ఫుడ్ ఐటమ్స్ సరఫరా



**హైదరాబాద్,మార్చి11( రిపబ్లిక్ న్యూస్)** మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ ప్రభావం హైదరాబాద్‌లోని హాస్టల్స్‌పై పడింది. ఇరాన్- ఇజ్రాయెల్ ఉద్రిక్తతల మధ్య గ్యాస్ సంక్షోభం వాటిల్లిన విషయం తెలిసిందే. దీంతో ప్రస్తుత హాస్టల్స్‌కు గ్యాస్ సరఫరా తగ్గింది. ఐటీ కారిడార్‌లో గ్యాస్ సరఫరా తగ్గడంతో ఫుడ్ ఐటమ్స్ తగ్గించారు. కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలవడంతో హాస్టల్ యాజమాన్యాలు ఆందోళనలో ఉన్నాయి.. ఈ అంశంపై హాస్టల్ అసోసియేషన్ ప్రతినిధులు స్పందించారు. కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిందని.. కావల్సినంత గ్యాస్ సరఫరా లేదన్నారు.. ప్రస్తుతం నగరంలో పదకొండు వేల హాస్టల్స్ ఉన్నాయని.. లక్షల మంది హాస్టల్స్‌లో ఉన్నారన్నారు.. ఎడ్యుకేషన్.. హాస్పిటల్‌కు సంబంధించిన హాస్టల్స్‌కు గ్యాస్ సరఫరా చేస్తున్నారని చెప్పారు.. 'కమర్షియల్ గ్యాస్ ఇవ్వకుంటే.. డొమెస్టిక్ గ్యాస్ రోజుకి ఒకటైన ఇవ్వాలని కోరారు.. అధికారులతో మాట్లాడాం.. రెస్పాన్స్ లేదు.. గ్యాస్ ఎక్కువగా కన్సంప్షన్ అయ్యే ఫుడ్ ఐటమ్స్ తగ్గిస్తున్నాం.. చపాతి దోశ వంటి ఐటమ్స్ తగ్గిస్తామని చెప్పాం.. హాస్టల్స్ మూసేసే పరిస్థితి రాదని అనుకుంటున్నాం..' అని హాస్టల్ యాజమాన్యాలు వెల్లడించాయి.

------



# ప్రతి గాయం ఒక సంతకమే..

మంచు మనోజ్

నటుడు మంచు మనోజ్ తన రాబోయే చిత్రం 'డేవిడ్ రెడ్డి' కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాడు. గత మూడు వారాలుగా జిమ్‌లో కఠినమైన కసరత్తులు చేస్తూ, తన పాత్రకు అవసరమైన ఫిజిక్‌ను సిద్ధం చేసుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో తన పట్టుదల గురించి వివరిస్తూ ఆయన సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది.

"మూడు వారాల క్రితం ఒక నిర్ణయం తీసుకున్నాను. ఇక సౌకర్యానికి తావు లేదు. సాకులు చెప్పడం లేదు. సోమవారం నుంచి మొదలుపెడదాం అనే ఆలోచన లేదు. మళ్లీ రియల్ స్టంట్స్ మోడ్‌లోకి వచ్చేశాను" అని మనోజ్ తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో రాశాడు. యాక్షన్ సినిమాల్లో నటించడం సాధ్యం కాదని, ప్రతి దెబ్బ, ప్రతి పతనం నిజంగానే ఉండాలని ఆయన పేర్కొన్నాడు. "శరీరమే మన నైపుణ్యం అయినప్పుడు, షార్ట్‌కట్‌లు ఆత్మద్రోహంతో సమానం. ప్రతి గాయం ఒక సంతకం" అని ఆయన వ్యాఖ్యానించాడు.

బాక్సింగ్ దిగ్గజం మహమ్మద్ అలీ మాటలను గుర్తుచేస్తూ "అసలైన పోరాటం లైట్ల వెలుగులో కాదు, జిమ్ లోనే! ఎవరూ చూడని జిమ్‌లోనే గెలుస్తాం లేదా ఓడిపోతాం" అని మనోజ్ పేర్కొన్నాడు. ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని, కానీ 21 రోజుల క్రితం ఉన్న మనిషిని ఇప్పుడు కాదని, ప్రస్తుతానికి ఇది చాలని ఆయన తెలిపాడు.హనుమరెడ్డి యక్కంటి దర్శకత్వంలో 'డేవిడ్ రెడ్డి' ఒక పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇటీవలే ఈ చిత్రంలో ఉక్రెయిన్ నటి మరియా రియాబోషప్కా హీరోయిన్‌గా నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

# టాలీవుడ్ లో పెళ్లి పీటలు ఎక్కబోతున్న మరో జంట?

## కాలభైరవ, కావ్య కళ్యాణ్ రామ్ పెళ్లి చేసుకోబోతున్నట్లు ఫిలిం నగర్ టాక్

## ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో ప్రేమ వివాహం





టాలీవుడ్ దిగ్గజ సంగీత దర్శకుడు కీరవాణి కుటుంబంలో త్వరలోనే శుభకార్యం జరగబోతుందనే వార్త ఇప్పుడు ఫిలిం నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. కీరవాణి కుమారుడు, తన గాత్రంతోనూ, సంగీతంతోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కాలభైరవ త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సమాచారం. అయితే, ఆయన పెళ్లాడబోయే అమ్మాయి మరెవరో కాదు... టాలీవుడ్ యువ నటి కావ్య కళ్యాణ్ రామ్ అని తెలుస్తోంది.వీరిద్దరి మధ్య కొంతకాలంగా సాగుతున్న పరిచయం కాస్తా ప్రేమగా మారిందని, ఇప్పుడు ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో పెళ్లి పీటలు ఎక్కేందుకు సిద్ధమైనట్లు ఫిలిం నగర్ టాక్. కాలభైరవ 'కార్తికేయ 2' వంటి చిత్రాలతో మ్యూజిక్ డైరెక్టర్‌గా తన సత్తా చాటగా, కావ్య కళ్యాణ్ రామ్ చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ మొదలుపెట్టి 'మసూద', 'బలగం' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలతో హీరోయిన్‌గా మంచి క్రేజ్ సంపాదించుకుంది. ప్రస్తుతం రెండు కుటుంబాల్లో వివాహ వేడుకలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని, ముహూర్తాలు ఖరారైన తర్వాత సోషల్ మీడియా వేదికగా అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సన్నిహిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. మెగా, అక్కినేని కుటుంబాల వివాహ వేడుకల సందడి తర్వాత, ఇప్పుడు కీరవాణి ఇంట జరగబోయే ఈ వేడుకపై సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

# 'కపుల్ ఫ్రెండ్లీ'.. ఓటీటీలోకి



యువ హీరో సంతోష్ శోభన్, మాజీ మిస్ ఇండియా మానస వారణాసి జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా 'కపుల్ ఫ్రెండ్లీ' ఓటీటీ ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. ప్రేమికుల రోజు కానుకగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం, మార్చి 13 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళ భాషలోనూ ఈ సినిమా అందుబాటులో ఉండనుంది.అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహించిన ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్, నగరాల్లో ఉద్యోగాల కోసం కష్టపడుతున్న యువతరం జీవితాలను, వారి మధ్య చిగురించే ప్రేమను సహజంగా ఆవిష్కరించింది. థియేటర్లలో యువతను బాగా ఆకట్టుకున్న ఈ సినిమా కథాంశం ఆసక్తికరంగా సాగుతుంది.నేటితరం యువత ఎదుర్కొంటున్న కెరీర్ సమస్యలు, ప్రేమ, సహజీవనం వంటి అంశాల చుట్టూ అల్లుకున్న కథ ఇది. చెన్నైలో ఇంటీరియర్ డిజైనర్‌గా స్థిరపడాలనుకునే శివ (సంతోష్ శోభన్), ఐటీ ఉద్యోగం కోసం ప్రయత్నించే మిత్ర (మానస వారణాసి) తమ లక్ష్యాల కోసం పోరాడుతుంటారు. అవకాశాలు రాక ఇబ్బంది పడుతున్న సమయంలో వీరిద్దరూ కలుస్తారు.ఒకే రకమైన లక్ష్యాలు, సమస్యలతో సతమతమవుతున్న శివ, మిత్ర అనుకోని పరిస్థితుల్లో ఒకే ఇంట్లో కలిసి ఉండాల్సి వస్తుంది. పెళ్లి కాకుండానే వారి మధ్య మొదలైన ఈ సహజీవనం ఎలాంటి మలుపులు తీసుకుంది? వారిద్దరి మధ్య ప్రేమ ఎలా పుట్టింది? ఉద్యోగాల వేటలో వారు పడిన కష్టాలు ఫలించాయా? చివరికి వారి ప్రేమకథ సుఖాంతం అయిందా లేదా? అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సినిమా సాగుతుంది



# స్కూటీపై అదిరిపోయే స్టిల్స్..

## కొత్త లుక్ లో ఆకట్టుకుంటున్న కళ్యాణి ప్రియదర్శన్!

: మలయాళ ముద్దుగుమ్మ కళ్యాణి ప్రియదర్శన్ అంటేనే ఒక పక్కింటి అమ్మాయిలాంటి ఫీలింగ్. కానీ, తాజాగా 'ట్రావెల్ లీజర్ ఆసియా' మ్యాగజైన్ కోసం ఆమె చేసిన ఫొటోషూట్ చూస్తే ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే! ముఖ్యంగా స్కూటీపై ఆమె ఇచ్చిన అదిరిపోయే స్టిల్స్, ఆ కళ్లల్లో మెరిసే ఆత్మవిశ్వాసం సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. మోడ్రన్ లుక్‌లోనూ క్లాసిక్ టచ్ ఇస్తూ, అటు గ్లామర్ ఇటు సింప్లిసిటీని కలగలిపి కళ్యాణి కొత్త ట్రెండ్ సెట్ చేస్తోంది. ఆ వివరాలు చూద్దాం.. చీసాధారణంగా హీరోయిన్లంటే కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం అనుకుంటారు. కానీ కళ్యాణి ప్రియదర్శన్ ఆ ఆలోచనను మార్చేసింది. ఆమె నటించిన 'లోకా చాప్టర్ 1: చంద్ర' సినిమాతో బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. ఇక ఫిమేల్ సూపర్ హీరో కాన్సెప్ట్‌తో వచ్చిన ఈ మూవీలో కళ్యాణి నటనకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. హీరోయిన్ ప్రాధాన్యత ఉన్న సినిమాలకు కూడా మంచి వసూళ్లు వస్తాయని ఈ సినిమా నిరూపించింది. ఈ క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని త్వరలోనే దీనికి సీక్వెల్ రాబోతోందని, అందులో కూడా తానే నటించబోతున్నానని కళ్యాణి స్వయంగా ప్రకటించి ఫ్యాన్స్‌లో జోష్ నింపింది

ఇక తాజాగా బయటకు వచ్చిన ఫొటోల విషయానికొస్తే.. కళ్యాణి అసలు సిసలు 'ట్రావెల్ గోల్స్' ఇస్తోంది. ఎర్రటి స్కూటీపై కూర్చుని ఆమె ఇచ్చిన స్టిల్స్ చూస్తుంటే, ఏదో అందమైన పర్యాటక ప్రాంతంలో విహరిస్తున్న అనుభూతి కలుగుతుంది. సాఫ్ట్ మేకప్, గాలికి ఎగిరే అలల వంటి జుట్టు, మరియు ఆమె చిరునవ్వు ఫొటోలకు ప్రాణం పోశాయి. ఇక ఈ షూట్‌లో ఆమె కేవలం గ్లామరస్‌గానే కాదు, చాలా పవర్‌ఫుల్‌గా కూడా కనిపిస్తోంది. అందుకే ఈ లుక్ చూసిన నెటిజన్లు "చంద్ర ఈజ్ బ్యాక్" అంటూ కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. ఆమె ఫ్యాషన్ సెన్స్ చాలా సహజంగా ఉండటమే దీనికి ప్రధాన కారణం. ~ాశ్రీంశీ =ఝుఀ - దురంధర్-2 నేర్పిస్తున్న పాఠం కళ్యాణి ప్రియదర్శన్ అంటే కేవలం అందం మాత్రమే కాదు, బలమైన క్యారెక్టర్లు చేయగల సత్తా ఉన్న నటి అని మరోసారి అర్థమవుతోంది. సినిమాల్లో సూపర్ ఉమెన్‌గా అలరిస్తూనే, బయట ఇలాంటి ట్రెండీ ఫొటోషూట్స్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మరి లోకా చాప్టర్ 2లో ఆమె ఎలాంటి విన్యాసాలు చేయబోతుందో చూడాలని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ గ్రేస్, ఈ కాన్ఫిడెన్స్ ఇలాగే కొనసాగాలని కోరుకుందాం.



# మార్షల్ ఆర్ట్స్‌తో అదరగొడుతున్న శ్రీయా రెడ్డి!



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాల్లో మార్షల్ ఆర్ట్స్‌కు ప్రత్యేక స్థానం ఉంటుంది. ముఖ్యంగా నాన్‌చాక్‌తో ఆయన చేసే విన్యాసాలకు అభిమానులు ఫిదా అవుతారు. అయితే, ఇప్పుడు ఆయన నటించిన 'ఓజీ' చిత్రంలో కీలక పాత్ర పోషించిన నటి శ్రీయా రెడ్డి తన యుద్ధ విద్యల నైపుణ్యంతో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఆమె ప్రాక్టీస్ చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు ఆమెను 'ఫీమేల్ ఓజీ' అంటూ ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.ఒక పాత్ర కోసం ఎంతైనా కష్టపడే తత్వం శ్రీయా రెడ్డి సొంతం. కేవలం నటనకే పరిమితం కాకుండా అత్యంత కఠినమైన ప్రాచీన యుద్ధ విద్య కలరిపయట్టులో శిక్షణ తీసుకుంటున్నారు. ఈ విద్యలో అత్యంత ప్రమాదకరమైన ఆయుధంగా భావించే 'ఉరిమి'ని అలవోకగా తిప్పుతూ ఆమె చేస్తున్న విన్యాసాలు చూసి అందరూ అబ్బురపడుతున్నారు. ఆమె వేగం, ఏకాగ్రత చూస్తుంటే నిజంగానే ఓ యుద్ధ వీరనారిలా కనిపిస్తోందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.ఈ క్రమంలోనే ఆమె అంకితభావం, నటన పవర్‌స్టార్ పవన్ కల్యాణ్‌ను సైతం ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలుస్తోంది. షూటింగ్ సమయంలో శ్రీయా రెడ్డి పనితీరును గమనించిన పవన్, ఆమెను ప్రత్యేకంగా ప్రశంసించారని సమాచారం. భవిష్యత్తులో మరోసారి కలిసి పనిచేయాలని ఉందని ఆయన చెప్పినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సాధారణంగా తన సహనటుల గురించి పవన్ బహిరంగంగా మెచ్చుకోవడం చాలా అరుదని, అలాంటిది శ్రీయా రెడ్డిని ప్రశంసించడం ఆమె ప్రతిభకు నిదర్శనమని అభిమానులు అంటున్నారు.

# మహేశ్ ఫ్యాన్స్‌కు సారీ చెప్పిన దర్శకుడు హరీశ్ శంకర్..



ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్, సూపర్ స్టార్ మహేశ్ బాబు అభిమానులకు బేషరతుగా క్షమాపణలు చెప్పారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా ప్రచార కార్యక్రమాల సందర్భంగా సోషల్ మీడియాలో తాను చేసిన ఒక వ్యాఖ్య వివాదాస్పదం కావడంతో ఆయన స్పందించి వివరణ ఇచ్చారు.వివరాల్లోకి వెళితే... పవన్ కల్యాణ్ అభిమాని ఒకరు 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం మహేశ్ బాబు సినిమా రికార్డులను బద్దలు కొట్టాలని ఆశిస్తూ ఎక్స్ (ట్విట్టర్) లో పోస్ట్ చేశారు. ఆ పోస్టుకు హరీశ్ శంకర్ రిప్లై ఇవ్వడంతో మహేశ్ ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో హరీశ్ శంకర్‌ను ట్రోల్ చేయడం మొదలుపెట్టారు.ఈ వివాదంపై హరీశ్ శంకర్ వెంటనే స్పందించారు. సినిమా షూటింగ్, సెన్సార్ పనుల హడావుడిలో ఉండటం వల్ల ఆ ట్వీట్‌ను పూర్తిగా చదవలేదని, కేవలం అభిమాని ఉత్సాహాన్ని చూసి పొరపాటున స్పందించానని తెలిపారు. తనకు మహేశ్ బాబు అంటే ఎంతో గౌరవమని, గతంలో ఆయన 'పోకిరి' సినిమాను ఎంతగానో ప్రశంసించిన విషయాన్ని గుర్తుచేశారు.రాజమౌళి-మహేశ్ బాబు కాంబినేషన్‌లో రాబోయే సినిమా భారీ రికార్డులు సృష్టించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. తన రిప్లై వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే క్షమించాలని కోరారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న సమయంలో కావాలని వివాదాలు సృష్టించే వ్యక్తిని కాదని ఆయన స్పష్టం చేశారు

# తల్లిదండ్రుల ఆశలు సమాధి



ఈత కొట్టడానికి వెళ్ళి ప్రాణాల మీదకు తెచ్చుకున్న విష్ణు

## సరదా .. ఓ యువకుడిని చిదిమేసిన జీవితం -అతన్ని నిస్సహాయ స్థితిలోకి నెట్టేసిన వైనం

## అచేతనంగా కొడుకు.. తల్లి ఆవేదన -ఈ సంఘటన చూసిన వారికి ఆగని కన్నీళ్లు

**అనంతపురం క్రైమ్, మార్చి 11,(రిపబ్లిక్ న్యూస్):**

**ఎదిగిన కుమారుడును చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు. కొడుకు అభిరుచికి తగ్గట్టుగా తల్లిదండ్రులు ఏది అడిగినా లేదనే వారు కాదు. కూరగాయల తరలించే కూలి పనులకు వెళుతూ తమను పోషిస్తాడని ఆశలు ఎన్నో. విధి వంచించి ఆ కుటుంబానికి కారు చీకటిని కమ్మేసింది. దీంతో ఆ కుటుంబం ఒక్కసారిగా కుదేలైంది.**

*నువ్వు ఏమి చేస్తున్నావో ఆలోచించవా..*
*ఆపద ముంచుకొస్తుందని గ్రహించవా..*
*కనిపించని లోతులో మునిగిపోతావని పసిగట్టవా..*
*క్షణికా వేశమా లేక నిర్లక్ష్యమా..*
*ఇవన్నీ నీవు తెలుసుకొనే లేపే ప్రమాదం అంచున*
*జీవిత గమనం శూన్యం అయ్యింది మిత్రమా..*
*కన్న తల్లిదండ్రుల ఆశలను సమాధి చేసి... వారికి*
*గుండె కోత గాయాల్ని మిగిల్చావు సోదరా..*

### కూర్చోలేని పరిస్థితిలో కొడుకు .. ఆవేదనలో వణుకు

పెళ్లీడుకొచ్చిన కొడుకు ఇంటికి పెద్ద దిక్కుగా ఉండి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కూరగాయలను వివిధ కూరగాయల మార్కెట్లలోకి తీసుకు వెళ్లేందుకు కూలి పనికి వెళ్లే వాడు. ఉన్న ఊరు కాదని జిల్లా సరిహద్దులు దాటి వివిధ ప్రాంతాలకు కూలి పనికి వెళ్తూ .. వచ్చిన డబ్బుతో కుటుంబాన్ని పోషిస్తూ కన్న తల్లిదండ్రులకు ఆసరాగా ఉంటున్నాడు. ఆ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న విష్ణు అనే వ్యక్తి నాలుగు నెలలక్రితం నంద్యాల జిల్లా చిరువల్లి హెచ్ ఎల్ సి కెనాల్ కాలువ లో ఈతకు వెళ్లి ప్రమాదానికి గురయ్యాడు. ఈత కొట్టేందుకు నీటిలోకి దూకిన విష్ణు కి వెన్నెముక దెబ్బతిని, కాళ్లు, చేతులు సచ్చిపడిపోయి, నడుము కింది భాగం పెద్ద గాయం ఏర్పడింది. ఆ పొడవాటి గాయం దుర్వాసన వస్తోంది. ఆ ప్రదేశంలో ఎర్రగా పుండుబారిపోయి ఉండడంతో గాయపడిన వ్యక్తి కూర్చోలేని పరిస్థితిలో ఉన్నాడు. కేవలం కొన ఊపిరి మాత్రమే ఉంది. తల తప్ప మిగతా కాళ్లు, చేతులు పనిచేయకపోవడంతో నిస్సహాయ స్థితిలో ఉన్నాడు. ప్రాణాపాయం లేదని వైద్యులు నిర్ధారణ చేశారు. దీంతో బాధితుడు ప్రాణానికి ముప్పు తప్పింది. కానీమెరుగైన వైద్యం అందిస్తే గనుక కొద్ది కాలానికి మామూలు మనిషి అయ్యే అవకాశం ఉందని వైద్యులు చెప్పారు. దీంతో కొండంత ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు తన కొడుకు ఎప్పుడు కోలుకుంటాడా .. కళ్ళ ముందు ఎప్పుడు తిరుగుతాడా అని వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. పుట్టిన ముగ్గురిలో రెండో కొడుకు అయిన విష్ణు కళ్ళ ముందు విగత జీవిగా పడి ఉండటాన్ని తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోయారు. ఇంత కష్టం మాకే ఎందుకు వచ్చిందని సందిగ్ధతలో పడి ఉన్నారు.నాలుగు నెలల క్రితం ఈతకు వెళ్లిన విష్ణుకు ప్రమాదం జరగడంతో కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందజేశారు. అయితే రెండు నెలలుగా చికిత్స అనంతరం బుధవారం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మెరుగైన వైద్యం కోసం చేర్పించారు.



పెద్ద గోతిగా ఏర్పడిన నడుము భాగం (ఫైల్ ఫోటో)

### కాళ్లు చేతులు పూర్తిగా సచ్చుబడిపోయాయి

శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మండలంలోని వెంకట తిమ్మాపురం గ్రామంలో సంఘ చిన్న ఓబులయ్య అనసూయమ్మ దంపతుల రెండవ కుమారుడు విష్ణు (24) ఈతకు వెళ్లి ప్రమాదానికి గురై ప్రాణాల మీదకు తెచ్చుకున్నాడు. ఇతను నలుగురు వ్యక్తులతో కలిసి వివిధ మార్కెట్లకు కూరగాయలను వాహనాలలో తరలించేందుకు కూలి పనికి వెళ్లేవాడు. ఈ క్రమంలో చిరువల్లి హెచ్ ఎల్ సి కెనాల్ కాలువలో సరదాగా ఈత కొట్టేందుకు నీటిలోకి దూకాడు. నలుగురు వ్యక్తులతో కలిసి వెళ్లిన విష్ణుని నీటిలోకి దూకద్దు అని తన స్నేహితులు ఎంత మొరాయించి చెప్పినా కూడా వినకుండా ఒక్కసారిగా నీటిలోకి దూకాడు. దూకిన వెంటనే ప్రమాదనకురై కేకలు వేయడంతో ఇది చూసి చలించి పోయిన స్నేహితులు విష్ణుని బయటకి తీసి పొత్తికడుపును నొక్కి నీరు బయటకు వచ్చేలా ప్రయత్నం చేశారు. దీంతో ప్రమాదం నుంచి ప్రాణాపాయం తప్పింది. కానీ తలకు ఏమాత్రం గాయం కాలేదు .. కాళ్లు, చేతులు పూర్తిగా సచ్చుబడిపోయాయి, నడుము కింది భాగం భయంకరమైన లోతైన గాయం ఏర్పడి తీవ్ర రక్తస్రావం అయ్యి భయంకరమైన దుర్వాసన వస్తుంది.దీంతో ప్రాణాల మీదకు తెచ్చుకున్న స్నేహితులు దిక్కుతోచని స్థితిలో వారి తల్లిదండ్రులకు విషయాన్ని తెలిపారు. అనంతరం గాయపడిన విష్ణుని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి రెండు నెలల పాటు అదే ఆసుపత్రిలో వైద్యం అందించారు.

### సాయం అందించి నా కుమారుడిని ఆదుకోండి

#### విష్ణు తల్లి అనసూయమ్మ వేడుకోలు

చేతికొచ్చిన కొడుకు ఈతకు వెళ్లి.. ప్రాణాల మీదకు తెచ్చుకున్నాడు అని విలపించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించి రెండు నెలలు అక్కడే వైద్యం చేయించారు. అనంతరం అనంతపురం సర్వజన ఆసుపత్రికి బుధవారం తీసుకొచ్చి అడ్మిట్ చేయించారు. కొడుకు కదలలేక నిస్సహాయ స్థితిలో ఉన్న విష్ణు ని చూసి తల్లి గోడున ఏడుస్తోంది. ఈ సంఘటన అనంతపురం సర్వజన ఆస్పత్రిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనను చూసిన ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టుకున్నారు. తలకు మాత్రం ప్రమాదం జరగలేదు. మిగతా కాళ్లు, చేతులు పనిచేయకపోవడంతో నిస్సహాయ స్థితిలో పడి ఉన్న కొడుకును చూస్తూ తల్లి కొట్టుమిట్టాడుతోంది. నిరుపేద కుటుంబం అయినందున కొడుకు ప్రాణాలను నిలబెట్టేందుకు కన్నతల్లి పడుతున్న కష్టం వర్ణనాతీతం. మెరుగైన వైద్య చికిత్సకు డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని, దాతలు ఎవరైనా సహాయం అందజేస్తే తన కొడుకు ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆ తల్లి వేడుకొంది. దాతలు సహాయం అంత చేయదలచిన వారు ఫోన్ పే నంబర్ 6302444816 కు సహాయం అందించాలని ఆమె వేడుకున్నారు.

## ఆయుష్ యోగ ఆధ్వర్యంలో

# 80 వేల రూపాయలు ఆర్థిక సహాయం

### ఆయుష్ యోగ సేవలు ప్రశంసనీయం- కండే శ్యామ్

**నంద్యాల మార్చి11( రిపబ్లిక్ న్యూస్)**

రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోయిన నేపాలి నుంచి వచ్చిసిరివెళ్ల గ్రామంలో గుర్కా వృత్తి కొనసాగిస్తున్న 33 సంవత్సరాల కృష్ణకు నంద్యాల నెరవాటి హాస్పిటల్ నందు గురువారం శస్త్ర చికిత్స చేయడం జరుగుతుంది

ఈ సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షులు కండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం సిరివెళ్ల గ్రామం నుండి శస్త్ర చికిత్స నిమిత్తం నన్ను కలవగా నంద్యాల ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ సుమన్ కుమార్ కందూరి గారిని కలవగా సిటీ స్కాన్ చేపించి పరిశీలించగా మోకాళ్ల వద్ద కట్ అయినది అని తెలిపారు, దీనికి తప్పనిసరిగా ఆపరేషన్ చేసి నయం చేయవలసింది కానీ ఒట్టి కట్టు ద్వారా నయం కాదని తెలిపారు, ఈ విషయాన్ని యోగా సభ్యులకు, భారత్ వికాస్ పరిషత్ సభ్యులకు మరియు సోషల్ మీడియాలో స్టేటస్ లో ప్రచురించగా సుమారు 120 మంది దాకా స్పందించి 70 వేల రూపాయలు అకౌంట్ లో వేశారు, అలాగే నా వంతు సహకారంగా ₹10, 116 మరియు దాతల సహకారంతో అకౌంట్లో పడిన 70 వేల రూపాయలను బుధవారం ఎస్బిసిఐ మల్లికార్జున గుప్తా చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.9989983673 దాతలు ఎవరైనా కానీ ఈ ఫోన్ పే నెంబర్ కు డబ్బులు పంపి సహాయం చేయగలరని కోరారు

ఈ సందర్భంగా ఎస్బిసిఐ మల్లికార్జున గుప్త మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు నుంచి యోగాతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇప్పుడు దేశం కానీ దేశం నుంచి వచ్చిన నేపాల్ వాసి కృష్ణకు కాలు విరిగిన విషయం తెలుసుకొని కండె ఆనంద్ గురూజీ బాధ్యతలు తీసుకుని గత రెండు రోజుల నుండి ఎవరికి భారం లేకుండా కేవలం 500 రూపాయలు చెల్లిస్తే గూర్ఖా అతని వృత్తి కొనసాగించుకుంటాడని సోషల్ మీడియాలో ప్రచురించడంతో అనేకమంది స్పందించి ముందుకు వచ్చినందుకు దాతలకు ధన్యవాదాలు తెలుపుతూ బాధితులకు నా వంతు సహకారం కూడా అందిస్తానని తెలిపి, ఇంకనూ తక్కువైన మొత్తాన్ని మిగిలినవారు వీరిని ఆదర్శంగా తీసుకుని మానవత్వంతో ముందుకు వచ్చి సహకారం అందించవలసిందిగా కోరుకుంటూ ఖండే ఆనంద్ గురూజీని అభినందించారు.





ఇంకనూ సుమారు 70 వేల రూపాయలు పైన ఆపరేషన్కు మరియు మూడు నెలలకు పైగా గూర్ఖా కు పూట గడవడం కొరకు నిత్యావసర వస్తువులు ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం ఉన్నది, సహకారం అందించిన దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము ఇంకను అవసరమైన మొత్తం కొరకు స్పందించి సహకారం అందించవలసిందిగా కోరుకుంటున్నాము అని ఆనంద్ గురూజీ తెలియజేశారు

ఈ సందర్భంగా కౌన్సిలర్ కండే శ్యాంసుందర్లాల్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం ఆనంద్ గురూజీ భారత్ వికాస్ పరిషత్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలంలోనే సుమారు 12 లక్షల రూపాయలతో దాతల సహకారంతో కృత్రిమ దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు ఏర్పాటు చేయడం మరియు కుట్టు మిషన్లు సైకిళ్లు గ్రైండర్లు అందజేసిన విషయం అందరికీ తెలిసింది ఇప్పుడు మరలా పొట్టకూటి కొరకు నేపాల్ నుండి వచ్చి సిరివెళ్ల గ్రామంలో కృష్ణ అనే యువకునికి కాలు విరగడంతో దాతలకు తెలియజేసి సుమారు 70 వేల రూపాయలు వసూలు చేయడమే కాక తన సొంత డబ్బులు 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్న కండే ఆనంద్ గురూజీని అభినందిస్తూ గుర్కా కృష్ణకు ఆపరేషన్ విజయవంతమై తన వృత్తిని చక్కగా కొనసాగించుకోవాలని కోరుకున్నారు హాయ్ శివ ఆధ్వర్యంలో కందె ఆనంద్ గురూజీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు

ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ ప్రధాన కార్యదర్శి కూరాకు వీరాంజనేయ ప్రసాద్ జెట్టి వెంకటేశ్వర్లు మంచికంటి వెంకటేశ్వర్లు నాగేల్ల నాగరాజు గంతి తానేష మందుల సురేష్ ఉల్లి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

## ఐ ఎన్ టి ఎస్ ఓ ఫలితాలలో విజయభేరి

### మోగించిన శ్రీ చైతన్య నంద్యాల - 4 విద్యార్థులు




**నంద్యాల ఫిబ్రవరి 11 (రిపబ్లిక్ న్యూస్) :** ఐ ఎన్ టి ఎస్ ఓ రెండవ లెవెల్ ఫలితాలలో శ్రీ చైతన్య నంద్యాల -4 కి చెందిన విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో గ్రాండ్ ప్రైజ్ ల్యాప్ టాప్ సాధించిన విద్యార్థి ముని గగన్ కి నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్ రెడ్డి చేతులమీదుగా లాప్ టాప్, మెమెంటో మరియు గోల్డ్మెడల్ సర్టిఫికెట్స్ బహుకరించడం జరిగినది. అలాగే మొదటి బహుమతి ట్యాబ్లు సాధించిన ఇద్దరు విద్యార్థులు ఫవాజ్ ఐదవ తరగతి, ఫహిమ ఎనిమిదవ తరగతి విద్యార్థులకు జిల్లా ఉపవిద్యాధికారి శంకర్ ప్రసాద్ మరియూ మండల విద్యాధికారి బ్రహ్మం నాయక్ ట్యాబ్ లు బహుకరించడం జరిగింది, మొత్తం 267 మంది విద్యార్థులు మంచిఫలితాలను సాధించడం చాలా గొప్పవిషయం అని డి ఈ ఓ చెప్పడం జరిగింది. బహుమతులు సాధించిన విద్యార్థులను శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం సురేష్ , ఆర్ ఐ కోటయ్య చౌదరి అభినందించడమైనది. ఈ కార్యక్రమము లో ఏ సి ఓ గోవిందు , ప్రిన్సిపాల్ రఘునాథ్ రెడ్డి , డిన ఇబ్రహీం ఖలీల్ , శాలుమియా, ఏవో శేఖర్ , మరియూ ఉపాధ్యాయులు పాల్గొనడమైనది.

## ఉత్తమ పనితీరు ఆకట్టుకున్న కలెక్టర్లు

### వినూత్న ప్రయోగాలతో ప్రజలకు చేరువ

### ఏడు జిల్లాల కలెక్టర్లకు సిఎం చంద్రబాబు అభినందనలు

**అమరావతి,మార్చి11( రిపబ్లిక్ న్యూస్)**

ఉత్తమ పనితీరు కనబరిచిన ఏడు జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. అనకాపల్లి జిల్లాలోని పాఠశాలలు, హాస్టళ్లలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్లు అద్భుతమని సీఎం కొనియాడారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థులకు పోషకాహారం అందించడంలో ఇది ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అమరావతిలో జరుగుతున్న 6వ జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివిధ జిల్లాల్లో అమలవుతున్న వినూత్న కార్యక్రమాలను ప్రశంసించారు. పాలనలో పారదర్శకత, ప్రజలకు చేరువయ్యే విధానాలపై కలెక్టర్లకు దిశానిర్దేశర చేశారు. కరువు ప్రాంతమైన అన్నమయ్య జిల్లాలో నీటి నిల్వలను పెంచేందుకు కలెక్టర్ చేపట్టిన వినూత్న ఆలోచనలను సీఎం చంద్రబాబు మెచ్చుకున్నారు. కరువు నేలను జలసిరులతో నింపేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. పాలనను ప్రజల ముంగిట ఉంచేందుకు రూపొందించిన 'వైజాగ్ 1'యాప్ రూపకల్పనపై కలెక్టర్ పనితీరును ప్రశంసించారు. సాంకేతికతను వినియోగించుకోవడంలో ఇది ఒక ట్రెండ్ సెట్టర్ అని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చేపట్టిన ప్రయోగాత్మక కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో సత్ఫలితాలిస్తున్న 'సంజీవని' ప్రాజెక్టును అన్ని జిల్లాల్లోనూ తక్షణమే అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వచ్చిన 7 సక్సెస్ స్టోరీలు రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. వచ్చే కలెక్టర్ల సదస్సుకు 28 జిల్లాల నుంచి 28 సక్సెస్ స్టోరీలు రావాలని ఆకాంక్షించారు. ఈరాష్ట్రంలో సామాన్య ప్రజలకు నిత్యావసరాల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కలెక్టర్ల సదస్సులో ఆయన (వంట గ్యాస్) నిల్వలు, సరఫరా, ఉద్యాన ఉత్పత్తుల మార్కెట్ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సివిల్ సప్లైస్ మంత్రి నాదెండ్ల మనోహర్ ముగ్గురు సభ్యుల మంత్రుల కమిటీని సీఎం ప్రకటించారు.

## డ్వాక్రా ఉత్పత్తులకు ప్రమోషన్ కలెక్టర్లకు సిఎం చంద్రబాబు సూచన

**అమరావతి,మార్చి11( రిపబ్లిక్ న్యూస్)** డ్వాక్రా ఉత్పత్తులను ప్రమోట్ చేయాలని కలెక్టర్లను ఎపి సిఎం చంద్రబాబు ఆదేశించారు. బుధవారం కలెక్టర్లతో నిర్వహించిన భేటీలో 'ప్రొడక్ట్ పర్ఫెక్షన్' అంశంపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ డ్వాక్రా ఉత్పత్తులను 'స్వయం' బ్రాండ్ పేరుతో ప్రమోట్ చేస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా ఉత్పత్తుల మార్కెటింగ్కు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అమూల్ తరహాలో స్వయం బ్రాండ్ ద్వారా మార్కెటింగ్ చేయాలని చెప్పారు. డ్వాక్రా, మెప్మా ఉత్పత్తులకు స్వయం పేరిట బ్రాండింగ్.. లోగో ఏర్పాటు చేశామన్నారు. మల్టీ బిలియన్ డాలర్ల కంపెనీ తరహాలో బ్రాండింగ్కు కృషి చేయాలని కోరారు. అమూల్ తరహాలోనే సహకార విధానంలో మార్కెటింగ్ జరగాలన్నారు. డ్వాక్రా మహిళలు రుణాలను తప్పకుండా తిరిగి చెల్లిస్తారని, వారికి రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తాయి అని చంద్రబాబు తెలిపారు.




printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com